

మంత్రి కోమటిరెడ్డి ని కలిసిన దైద రవీందర్

నవతెలంగాణ- నకిరేకల్

రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని నార్కట్ పల్లి వివేర హెూటల్ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

శుక్రవారం | డిసెంబర్ 06, 2024 | www.navatelangana.com



వీఎన్ స్ఫూర్తితో...

ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తాం



నల్లగొండ

నవతెలంగాణ-క్లాక్‌టవర్

తెలంగాణ సాయుధ పోరాట యోధులు మల్లు వెంకట్ నరసింహ రెడ్డి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి , రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు మల్లు వెంకట నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక దొడ్డికొమురయ్య భవనంలో వీఎన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించారని కొనియాడారు. ఉద్యమంలో అనేక ఆటుపోట్లు ఎదురైనా నికరంగా మరణించేంతవరకు ఎర్రజెండా నాయకత్వంలో అనేక ఉద్యమాలు రూపొందించారని అన్నారు. నాయకత్వ తయారీలో, కార్యకర్తల యోగక్షేమాలు చూడడంతో పాటు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం నడికుడి రైల్వే జంక్షన్, ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు నిర్మాణం కోసం సీపీఐ(ఎం)ద్వారా ఎంపీ ఎమ్మెల్యేలు గెలిచిన వారి చేత పార్లమెంట్లో అసెంబ్లీలో ఒత్తిడి చేయించి సాధించేందుకు కృషి చేశారని కొనియాడారు. వారి స్ఫూర్తితో నేడు కేంద్రం అవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని ,రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలు కోసం పోరాటాల రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం, సయ్యద్ హాశం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళీధర్, ఎండి సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, కొండ అనురాధ, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, నల్లగొండ, తిప్పర్తి మండల కార్యదర్శులు నలపరాజు సైదులు, మన్యం బిక్షం ఊట్కూరి నారాయణరెడ్డి , తుమ్మల పద్మ ,కుంభం కృష్ణారెడ్డి, బాణాల పరిపూర్ణ చారి, కోట్ల అశోక్ రెడ్డి, గుండాల నరేష్, మారగోని నగేష్, కందుల అశోక్, పోలే సత్యనారాయణ, బొల్లు రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : వీఎన్ ఆశయాలను సాధించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. మల్లు వెంకట నర్సింహారెడ్డి 20 వర్ధంతి



మిర్యాలగూడ

సందర్భంగా స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో వీఎన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎర్రజెండా నిర్మాణానికి ఆయన విశేష కృషి చేశారన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు సాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీరపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భవాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, ఆయూబ్, పాదూరి శశిధర్ రెడ్డి, రేమిడల పరుశు రాములు నాయకులు తిరుపతి రామ్మూర్తి, అరుణ, గోవర్ధన, వాడపల్లి రమేష్, లక్ష్మీ నారాయణ, హరి బాబు, పథాని శ్రీను, చారి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి కా, మల్లు వెంకట నర్సింహా రెడ్డి జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శ ప్రాయమని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య అన్నారు.చిట్యాల మండల కేంద్రంలో గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో వీఎన్ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు 20ఏండ్ల జిల్లా కార్యదర్శి గా, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులుగా ఎనలేని కృషి చేసిన వీఎన్‌సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్,పట్టణ



చిట్యాల

కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ రెడ్డి, మండల నాయకులు ఐతరాజు యాదయ్య, మాదరగోని వెంకన్న,శివనేనిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ చొప్పరి సంధ్యారాణి, మాజీ ఎంపీటీసీ చొప్పరి మల్లేశం,పాలమాకుల అర్జున్, గుడిసె లక్ష్మీనారాయణ, చిర్రబోయిన గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

చండూరు : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మల్లు వెంకట నరసింహారెడ్డి వర్ధంతి ని గట్టుప్పల మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. వీఎన్ చిత్రపటానికి ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బొట్టు శివ కుమార్,కర్నాటి వెంకటేశం, చిక్కుల సైదులు, పబ్బు మారయ్య, విశ్వనాథ చారి, పసుపుల చెన్నయ్య, కర్నాటి యాదయ్య, నల్లవెల్లి బిక్షం, ముసుకు బుచ్చిరెడ్డి, ఖమ్మం చిన్న యాదయ్య ఖమ్మం నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

నార్కట్ పల్లి : తెలంగాణ సాయుధ పోరాట యోధులు మల్లు వెంకట్ నర్సింహారెడ్డి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి బయన్న అన్నారు గురువారం వర్ధంతి సందర్భంగా ఆ పార్టీ కార్యాలయంలో వీఎన్ చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల మాజీ కార్యదర్శి చెరుకు పెద్దులు, మండల కమిటీ సభ్యులు కల్లూరి యాదగిరి, కొప్పు శ్రవణ్,కుమ్మరి శంకర్, దండు రవి,బుల్లెదు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి సిద్ధం

- బ్రాహ్మణవెల్లంలలో.. ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం, నల్లగొండలో మెడికల్ కళాశాల ప్రారంభం
- వీర్లపాలెంలో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ జాతికి అంకితం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది అవుతున్న సందర్భంగా ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా. 18 ఏండ్లుగా ఆగుతూ..సాగుతూ ఎట్టకేలకు బ్రాహ్మణ వెల్లంల రిజర్వాయర్ లో నీటిని పోసే కార్యక్రమంతో బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించుకొని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చిరకాలం వాంఛ కల సకారమవుతుంది. అదేవిధంగా రెండేండ్ల క్రితం నల్లగొండ పట్టణంలో రూ.275 కోట్లతో మెడికల్ కళాశాల పనులు ప్రారంభించి పూర్తయిన సందర్భంగా ప్రారంభించనున్నారు .అదేవిధంగా నూతనంగా 40 కోట్లతో నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన చేయనున్నారు. ఇదే క్రమంలో దామరచర్ల మండలం వీర్లపాలెంలో నిర్మితమవుతున్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ జాతికి అంకితం చేయడానికి. ప్రారంభానికి సర్వం సిద్ధం..

వెంకన్న కల.. నెరవేరుతున్న వేళ..

లక్ష ఎకరాలకు సాగునీరందించే లక్ష్యంతో2007 సెప్టెంబర్ 4న అప్పటి రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి నార్కట్ పల్లి మండల పరిధిలోని బ్రాహ్మణవెల్లంల గ్రామంలో అట్టహాసంగా శంకుస్థాపన చేశారు పానగల్. రిజర్వాయర్ నుంచి బ్రాహ్మణ వెల్లంల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లోనికి ఎత్తిపోసి, నల్లగొండ నార్కట్ పల్లి చిట్యాల, మునుగోడు, రామన్న పేట శాలిగౌరారం, కట్టంగూరు మండలాలలో 107 గ్రామాలకు త్రాగునీటితో పాటు ఒక లక్షఎకరాలకు సాగు నీరు అందుతుంది. 2007లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టుకు తొలుత రూ.699 కోట్లుగాఅంచనా వేసి రూ.547కోట్లకు అనుమతి పరిపాలనా ఇచ్చారు.2008 సంవత్సరంలో సాంకేతిక అనుమతి పొంది గత 17 ఏళ్లుగా ఆగుతూ సాగుతూ.. ఊరిస్తూ ఇప్పటికి ప్రాజెక్టు పనులు పూర్తిస్థాయిలో అయినప్పటికీ కుడి ఎడమ కాలువల భూసేకరణ 60 శాతం పనులతో నత్తనడకన సాగుతోంది. గత ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా తర్వాత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక చొర వతో కాలువ భూ సేకరణ మినహా పూర్తిస్థాయిలో ప్రాజెక్టు పూర్తి ఆ వ్వడంతో 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఉదయ సముద్రం ఉదయిస్తూ ఈనెల 7న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఏడాదిపాలన సంబరాల్లో భాగంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించేందుకు సిద్ధం చేస్తున్నారు . 18 ఏండ్ల నిరీక్షణ తర్వాత మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కల నెరవేరబోతుంది. దీంతో రైతులకు ఆశలు చిగురిస్తున్నాయి.

42 ఎకరాల్లో... వైద్య విద్య కళాశాల భవనలు సిద్ధం...

నల్గొండ జిల్లా కేంద్రంలో ఎస్ ఎల్ బి సి గంధం వారి గూడెం వద్ద గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరై 42 ఎకరాల స్థలంలో 12 ఎకరాల్లో. 275 కోట్ల రూపాయలతో ఆరు బ్లాకుల ను నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాల ను ప్రారంభించనున్నారు. అదే ప్రాంగణంలో 40 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టనున్న నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన చేయడానికి సిద్ధం చేస్తున్నారు. . అంతే కాక నల్గొండ జిల్లా కేంద్రంలో సెట్విన్ ద్వారా మహిళల కోసం ఏర్పాటు చేస్తున్న స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్నీ ప్రారంభానికి సిద్ధం. నూతనంగా నిర్మించనున్న గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన, కనగల్ , తిప్పర్తి మండలాలకు జూనియర్ కళాశాలు మంజూరయ్యాయని, వాటికి శంకుస్థాపన చేయనున్నారు.

యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ జాతి కి అంకితం

నల్గొండ జిల్లా దామరచర్ల మండలం, వీర్లపాలెం వద్ద ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో యూనిట్ -2 ఎన్ర్జైజేషన్ ప్రారంభం కానుంది ముఖ్యమంత్రి చేతుల మీదుగా జాతికి అంకితం చేయనున్నారు..వ్యవసాయ ,పరిశ్రమ, గృహ అవసరాలను అన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఏ రంగంలో విద్యుత్ సమస్య రాకుండా పూర్తిస్థాయిలో విద్యుత్తు అందించే విధంగా విద్యుత్ ఉత్పత్తిని అందించనున్నారు.గతంలో వై టి పి ఎస్ యూనిట్- 2 సింక్రనైజేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించిన విషయం తెలిసిందే.2025 మే నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ద్వారా పూర్తిస్థాయిలో 4 వేల మెగావాట్ల విద్యుత్ ను గ్రిడ్ కు అనుసంధానం చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు.2028 -29 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 22,488 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తిఇది 2034- 35 నాటికి 31,809 మెగావాట్ల డిమాండ్ కు పెరిగే అవకాశం ఉన్నట్లు అంచనా.

రుచి కరమైన ఆహారం అందించాలి

నవతెలంగాణ- త్రిపురారం

ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన రుచి కరమైన భోజనం అందించాలి మెడికల్ ఆఫీసర్ డా.శంకర్ నాయక్ అన్నారు. గురువారం రాజీవ్ కాలనీ ఉన్న మినీ గురుకులం పాఠశాలల్లో మెడికల్ ఆఫీసర్ , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ , వైద్య సిబ్బంది మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కూరగాయలను బియ్యాన్ని నూనెలను పరిశీలించారు. అంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. రుచికరమైన ఆహారాన్ని అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వంట మనుషులు పరిశుభ్రంగా ఉండి రుచికరమైన ఆహారాన్ని వండి పెట్టాలని కోరారు.

భూసార పరీక్షలు తప్పనిసరి

నవతెలంగాణ -పెద్దవూర

ప్రతి మూడేళ్లకు ఒకసారి రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకొని నేల ఆరోగ్యాన్ని సమతుల్యంగా ఉంచుకోవాలని మండల వ్యవసాయాధికారి సందీప్ రెడ్డి తెలిపారు.గురువారం ప్రపంచ మృత్తి కా ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని రైతు వేదిక లో రైతులకు అవగాహన కల్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్ రెడ్డి, ఏఈఓ లు ఆంజనేయులు, మధుకర్, స్వాతి, శారద లోని రైతులు పాల్గొన్నారు.

దిగువ కృష్ణానదిలో డ్రోన్ కెమెరాలతో జెన్కో సర్వే

- టర్బన్స్ రివర్స్ పంపింగ్ లో ఇబ్బందులు అధిగమించడానికే
- జెన్కో సీఈ మంగేష్ కుమార్ నాయక్

నవతెలంగాణ -నాగార్జునసాగర్

సాగర్ లోని ప్రధాన డ్యాము, డ్యామ్ దిగువ కృష్ణానది లో డ్రోన్ కెమెరా తిరుగుతూ ఉండడం గురువారం సాగర్ లో చర్చనీయమైంది . దీనిపై వివరాలు సేకరించగా ప్రధాన జల విద్యుత్ కేంద్రంలో రివర్స్ పంపింగ్ ప్రక్రియ జరిగేటప్పుడు అడ్డంకులను అధిగమించడానికి



జెన్కో సర్వే నిర్వహిస్తున్నట్లుగా తెలుస్తుంది. ఈ విషయంపై స్థానిక జన్కో సీఈ మంగేష్ కుమార్‌ని వివరణ కోరగా సాగర్ లోని ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో రివర్స్ పంపింగ్ ప్రక్రియ కొనసాగేటప్పుడు విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ముందు భాగాన ఉన్న నీరు కావలసినంత ప్రెజర్‌తో రాని కారణంగా టర్బన్ల పనితీరుపై ప్రభావం చూపుతుందని ఈ సమస్యను అధిగమించడానికి చెన్నైకి చెందిన వ్యాట్కో కంపెనీ వారితో డ్రోన్ కెమెరాతో ఈ సర్వేని నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. వారం రోజులపాటు నిర్వహించే ఈ సర్వే ద్వారా ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుండి టెల్ పాండ్ డ్యాం వరకు నీటి లభ్యత, నీటిలో మట్టి శాతం, రాళ్ల గుట్టలు, మట్టి గుట్టలు ఎంత మేరకు ఉన్నాయి, అవి రివర్సబుల్ టర్బన్ల పై ఎంత ప్రభావం చూపుతాయి అనే విషయాలను తెలుసుకొని వాటిని తొలగించి టర్బన్ల పనితీరును మెరుగుపరుచుతామన్నారు . ఈ వ్యాట్కో కంపెనీ వారు పూర్తి వివరాలు సేకరించి తమకు నివేదిక అందజేస్తారని ఆ నివేదికను జెన్కో ఉన్నత అధికారులకు పంపిస్తామన్నారు. వారం రోజులపాటు నిర్వహించే సర్వేలో నీటి వనరులకు సంబంధించిన నిపుణులతో పాటు హైడ్రాజిస్టులు కూడా ఉంటారన్నారు. ఈ సర్వే సరియైన అధిక మొత్తంలో నీటిని పంపింగ్ చేయడానికి మాత్రమే అని, రివర్స్ పంపింగ్ లో టర్బన్లపై ఒత్తిడి లను, అడ్డంకులను తొలగించడానికి ఈ సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు.

మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన తహసీల్దార్

నవతెలంగాణ- నకిరేకల్

పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల తహసీల్దార్ ఎస్. కె. జమీరుద్దీన్ సందర్శించారు. పాఠశాలలోని మధ్యాహ్నం భోజనం వంటకాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మేక నాగయ్య, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పూర్తి

- ప్రాజెక్టు పెండింగ్ పనులకు రూ.500 కోట్లు ప్రకటించాలి
- నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నవతెలంగాణ- చిట్యాల

బీఆర్ఎస్ హయాంలోనే బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పూర్తయ్యిందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఈ నెల7న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి దామరచర్లలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్, పేద విద్యార్థులను వైద్యులుగా తీర్చిదిద్దాలనే ఆలోచనతో నల్లగొండలో మెడికల్ కాలేజీ, రైతులకు సాగునీరు ఇవ్వాలని బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు కు బీఆర్ఎస్ హయాంలోనే నిధులు ఇచ్చి పనులు చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 12 నెలల కాలంలో ఉదయ సముద్రం ప్రాజెక్టుకు రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. పైసా పని చెయ్యకుండా ఎందుకు వస్తున్నారని, కేసీఆర్ చేసిన పనులకు శిలఫలకాలు వేయించుకోవడం కోసం వస్తున్నారా, కేవలం వాటిని ప్రారంభించడం కాకుండా జిల్లా అభివృద్ధికి ఏం నిధులు ఇస్తారో చెప్పాలన్నారు బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుకు 500 కోట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. సిఎంను కలసి వినతి పత్రం అందజేస్తామన్నారు. రైతులకు సాగునీరు ఇవ్వాలని ఎస్ఎల్బీసీ కింద చేపట్టిన బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుకు బీఆర్ఎస్ హయంలోనే నిధులు ఇచ్చి పనులు చేశామని కేసీఆర్, కేటీఆర్ ,హరీష్ రావు, జగదీశ్ రెడ్డి సహకారంతో ట్రయల్ రన్ నిర్వహించామన్నారు. ఈ సమావేశంలో సుంకరి యాదగిరి, కొలను వెంకటేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, పట్టణ అధ్యక్షులు పోన్నం లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం

నవతెలంగాణ -పెద్దవూర



ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజాపాలన లక్ష్యమని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పొట్టిచేలిమ వద్ద కుంకుడు చెట్టు తాండ లిఫ్ట్ డిస్ట్రిబ్యూటరీ 08,09కాలువకు ట్రయల్ రన్ నీటివిడుదల చేసి మాట్లాడారు. ఈ లిఫ్ట్ ద్వారా కుంకుడు చెట్టు తండా,గాత్ తండా, తూటిపేట తండా, పాశవాని గూడెం, జానారెడ్డి కాలనీ, రంగుండ్ల, యల్లాపురం తండా గ్రామాల రైతుల 10,వేల ఎకరాలకు వ్యవసాయ పంట పొలాలకు నీళ్ల అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మల పల్లి శేఖర్ రెడ్డి,మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, కాంగ్రెస్ మండల నాయకులు పగడాల నాగరాజు,మేరావత్ మునినాయక్, అనుముల అంజి, లాలు నాయక్, భాస్కర్ నాయక్, బాలు నాయక్, సర్దార్ నాయక్,చందు, పాండు నాయక్, శంకర్ నాయక్,శ్రవణ్ కుమార్ రెడ్డి, భీమ్లా నాయక్,హరి నాయక్, నాగార్జున రెడ్డి,హనుమా నాయక్,లక్ష్మయ్య, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

హరీశ్‌రావు,జగదీశ్‌రెడ్డిల అరెస్టులను ఖండిస్తున్నాం



నవతెలంగాణ-మర్రిగూడ

మాజీ మంత్రులు ప్రస్తుత ఎమ్మెల్యేలు హరీశ్ రావు,జగదీశ్ రెడ్డి ల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ అన్నారు. గురువారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బెదిరింపు రాజకీయాలకు తెరలేపుతుందని అరెస్టులు బీఆర్ఎస్ నాయకులకు కొత్తేమి కాదని తెలంగాణ రాష్ట్ర సాధనలో ఇలాంటివి అనేకమని పేర్కొన్నారు.ఒంటి చేత్తో ఉద్యమాన్ని నడిపిన నాయకులు ఇలాంటి ఉడత బెదిరింపులకు లొంగరని ఆరోపించారు.ప్రభుత్వం హామీల అమలుపై దృష్టి సాధించకుండా అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని తెలిపారు.తెలంగాణ సభ్య సమాజం ప్రతిదీ గమనిస్తున్నదని ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.

'ఏ ఒక్క హామీని అమలు చేయలేదు'

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ఎంసీపీఐయూ రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య అన్నారు. గురువారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి అనంతరం కార్యాలయ డీఏఓ శర్మకు వినతిపత్రం అందచేసి ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోపు అన్ని హామీలను అమలు చేస్తామని వాగ్దానాలు చేసి ఇప్పటివరకు ఏ ఒక్క హామీని అమలు చేయకుండానే విజయోత్సవాలు నిర్వహిస్తూ ప్రజా ధనాన్ని వృధా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, నాయకులు పోతుగంటి కాశీ, రామాంజి జ్యోతి, వస్కుల చంద్రకళ, ధీరావత్ మోహన్‌నాయక్, తలకొప్పుల మురళి, కందికంటి ప్రేమ్‌కుమార్, ప్రశాంత్, కిరణ్, రమణ పాల్గొన్నారు.

చివరి ఇండ్ల వరకు మంచినీరు అందిస్తాం

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ- నకిరేకల్



నకిరేకల్ పట్టణంలో చివరి ఇండ్ల వరకు మంచినీరు అందిస్తామని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. గురువారం ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా అమృత్ 2.0 పథకం లో భాగంగా మార్కెట్ యార్డు, నిమ్మ మార్కెట్ లో రూ. 25 కోట్ల తో నిర్మించే నిర్మాణ పనుల శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రూ. 25 కోట్ల అంచనా తో పనులు ప్రారంభించినట్లు తెలిపారు. మార్కెట్ యార్డులో ఏడు లక్షల లీటర్లు, నిమ్మ మార్కెట్ యార్డులో ఏడున్నర లక్షల లీటర్ల ట్యాంకులను నిర్మించనున్నట్లు తెలిపారు. రక్షిత మంచినీటి పథకం కింద 42 కిలోమీటర్ల పైప్ లైన్ ద్వారా తాగునీరు అందిస్తామన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం ఈనెల 7న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదన్నారు రానున్న నాలుగు సంవత్సరాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.



కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలు

- ఎమ్మెల్యే బాలునాయక్

నవతెలంగాణ -కొండమల్లేపల్లి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కాంగ్రెస్ కార్యకర్తలే పట్టుగొమ్మలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ కొండమల్లేపల్లి మండల అధ్యక్షునిగా ఎన్నికైనటువంటి మూడవ త్ మంగ్యా నాయక్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఏ కుల అనిత సురేష్ లు హైదరాబాదులో ఎమ్మెల్యే బాలునాయకును మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే మంగ్యా నాయక్, అనితలను శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ రావడానికి ముఖ్య కారణం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలేఅన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మండల ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏరుకొండ రాము, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, ఏ కుల సురేష్, మహేందర్, కార్తీక్, సేవ ,ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం చోరీ

నవతెలంగాణ -చింతపల్లి

మండల కేంద్రంలో ఉన్న దుర్గ వైన్స్ ,శ్రీ సాయి వైన్స్ లో మద్యం విక్రయ దుకాణాలలో బుధవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దొంగలు పైకప్పు ద్వారా ప్రవేశించి నగదు ,మద్యం బాటిళ్లను ఎత్తుకెళ్లినట్లు ఎస్ఐ యాదయ్య తెలిపారు. వీటి విలువ మొత్తం 75 వేల ఉంటుంది. గడిగ రాజు దుర్గా వైన్స్ క్యాషియర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మాజీ మంత్రుల అరెస్టు హేయనీయం

● బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య



నవతెలంగాణ-తుంగతుర్తి

రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి నిర్బంధ పాలన కొనసాగిస్తుందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ మంత్రులను జగదీష్ రెడ్డి, హరీష్‌రావులను అక్రమ అరెస్టు చేసి నిర్బంధించడం హేయమైన చర్య అన్నారు.రాష్ట్ర సాధనలో కేసీఆర్ అడుగుజాడల్లో నడిచి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అడుగడుగునా రాజ్యాంగ ఉల్లంఘన చేస్తుందన్నారు. ప్రజల తరఫున పోరాటాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకుల పై అక్రమ కేసులు పెడతామంటే బెదిరేది లేదని ప్రజా క్షేత్రంలో నిలదీస్తూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పచ్‌లు యాకూ నాయక్, కుంటపల్లి సుధాకర్,రవి నాయక్ పాల్గొన్నారు.

మానవ హక్కులను కాపాడుకోవాలి

నవతెలంగాణ-మునగాల

మానవ హక్కులను కాపాడుకో వాల్సిన బాధ్యత మనందరి పై వుందని ఐద్వా రాష్ట్ర కమిటీ స భ్యురాలు జూలకంటి విజయల క్ష్మి అన్నారు.మానవ హక్కుల ది నోత్సవాల్లో భాగంగా గురువారం కస్తూరి భా బాలికల విద్యాలయం లో మరియు స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సదస్సులో ఆమె మాట్లాడారు. రోజు రోజుకు మహిళలపై జరుగు తున్న దాడులను హింసను అరిక ట్టాలని డిమాండ్ చేశారు.మహి ళల పై వివిధ రూపాల్లో జరుగు తున్న దాడులను మద్యం మాదక ద్రవ్యాలే కారణమన్నారు. మద్యా నికి యువత బానిసలై మద్యం మత్తులో అమ్మాయిలపై మానసిక లైంగిక దాడులకు పాల్పడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏరులై పారుతున్న మద్యాన్ని ని షేధించాలన్నారు. సమాజంలో సగ భాగం ఉన్న మహిళలకు చట్ట సభల్లో 33శాతం రిజర్వేషన్ అ మలుచేయాలని సూచించారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక మ హిళలకు పూర్తిగా రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. ఎన్ని చట్టాలు వచ్చిన ఆచరణలో అమ లు కావటం లేదన్నారు.ఈ కార్య క్రమంలో ఐద్వా జిల్లా కమిటీ స భ్యులు షేక్ ఖాజాబీ, బచ్చలకూర మంగమ్మ ముత్యాలు, ఝాన్సీ, రాములమ్మ, నాగమణి పాల్గొ న్నారు.

వీఎన్ స్ఫూర్తితో పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి



● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ఉమ్మడి నల్లగొండ జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, పీడిత తాడిత పేద ప్రజల హక్కుల కోసం తన జీవితాంతం పోరాటం చేసిన మల్లు వెంకట నరసింహారెడ్డి (విఎన్) స్ఫూర్తితో నేడు పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో వీఎన్ 20 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టు పార్టీని నిర్మించడంలో వీఎన్ పాత్ర మరువలేనిదన్నారు. ఎన్ని ఆటంకాలు వచ్చిన కడదాకా కమ్యూనిస్టు పార్టీలో కొనసాగిన మహా నాయకుడు వీఎన్ అని పేర్కొన్నారు. అనేకమంది శిష్యులను తయారుచేసి వారిని నాయకత్వంలోకి తీసుకువచ్చిన గొప్ప నాయకుడు వీఎన్ అని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీలో చీలికలు వచ్చినప్పుడు మొక్కవోని ధైర్యంతో పార్టీని కంటికి రెప్పలా కాపాడిన మహా నాయకుడు వీఎన్ అని కొనియాడారు. నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం వీఎన్ చేసిన పోరాటం మరువలేనిదన్నారు. నలగొండ జిల్లాలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కట్టాలని అనేక ఉద్యమాలు పోరాటాలు చేసిన ఫలితంగా సాగర్ డ్యాం నిర్మించడం జరిగిందన్నారు. బీబీనగర్ నుండి నడికుడి వరకు రైలు మార్గం నడపాలని జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయాలని ఏడు దశాబ్దాల పాటు ఉమ్మడి నల్గొండ జిల్లాలో అనేక ఉద్యమాలు నిర్వహించిన నాయకుడు వీఎన్ అని పేర్కొన్నారు. ఎలాంటి ఆడంబరాలకు పోకుండా నిడారంబర జీవితాన్ని గడిపిన గొప్ప నాయకుడన్నారు. పదవుల కోసం ఏనాడు పాకు లాడకుండా కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సీపీఐ(ఎం) బలమైన పార్టీగా తీర్చిదిద్దడంలో వీఎన్ విశేష కృషి చేశారని తెలిపారు. నేటికీ నల్గొండ జిల్లాలో కమ్యూనిస్టు నాయకులుగా ఉన్న వారంతా వీఎన్ శిష్యులేనని అన్నారు. రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలకు రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేశారని రాష్ట్రంలో రైతాంగం, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం వేలాది మంది ప్రజలను కదిలించి అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించిన గొప్ప పోరాట యోధుడు వీఎన్ అని కొనియాడారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యునిగా చాలాకాలం పని చేశారని ఆయన ఆశయాన్ని నేటి యువత ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, దండ వెంకట్ రెడ్డి, ఎల్గూరి గోవింద్, మేకన బోయిన శేఖర్ ,ధనియాకుల శ్రీకాంత్, జిల్లపల్లి నర్సింహారావు, మద్దెల జ్యోతి, సీపీఐ(ఎం) పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ 2 టౌన్ కార్యదర్శి పిండిగా నాగమణి తదితరులు పాల్గొన్నారు.

మోతె : మల్లు వెంకట నరసింహారెడ్డి ఆశయాలను నెరవేర్చాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ముల్కూర్ గోపాల్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో వీర తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉద్యమ నిర్మాత మల్లు వెంకట నరసింహారెడ్డి 20 వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల లేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఎందరినో కమ్యూనిస్టు కార్యకర్తలుగా నాయకులుగా తీర్చిదిద్దిన యోధుడు మన ముందు లేకపోవటం విచారకరమన్నారు ఈ వర్ధంతిలో మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీను చల్లపల్లి మల్లయ్య దోసపాటి శ్రీనివాస్ ఎడమ పద్మ యాదమ్మ దోస్పాటి శ్రీను పాల్గొన్నారు.

మద్దిరాల : మల్లు వెంకట నరసింహారెడ్డి 20వ వర్ధంతి వేడుకలను సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోలోజు సైదులు ఆధ్వర్యంలో మామిళ్ళ మడవలో ఆయన స్మారక భవనం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించినారు. ఈ కార్యక్రమంలో మామిళ్ళ మడవ సీపీఐ(ఎం) నాయకులు కొంపెల్లి నాగయ్య, నవిల మల్సూరు, సిరిపంగి ఏడుకొండలు, సిరిపంగి పున్నమ్మ, ఏర్పుల గణేష్, కొంపెల్లి రాములమ్మ, కొంపెల్లి కేతమ్మ, కొంపెల్లి రాములు, నాగమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ :తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు సీపీఐ(ఎం) రాష్ట్ర మాజీ నాయకులు మల్లు వెంకట నరసింహారెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో తొట్ల మాల్సూర్ స్మారక భవనంలో ఆయన 20వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన పోరాట చరిత్ర నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అంజేపెల్లి లక్ష్మయ్య, బొజ్జ శీను, తొట్ల శేఖర్, బాణాల మధుసూదన్ రెడ్డి, బత్తుల వెంకన్న, అంజిపెల్లి నరసమ్మ పాల్గొన్నారు.

కోదాడరూరల్ :తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం పోరాటం చేసిన వ్యక్తి మల్లు వెంకట నరసింహారెడ్డి అని రైతు



కోదాడరూరల్...

సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో మల్లువెంకట్ నరసింహరెడ్డి 20 వర్ధంతిని నిర్వహించి మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పోరాటాల గడ్డ అయిన తుంగతుర్తి ప్రాంతంలోని మామిళ్ళ మండవ గ్రామంలో మల్లు గోపాల్ రెడ్డి రామనర్సమ్మలకు మే 19 1930లో ధనిక రైతు కుటుంబంలో జన్మించి పీడిత జన విముక్తికై జీవితాంతం పోరాటాలు నడిపాడని వారన్నారు. పాలక పార్టీల అండతో పోలీసులు ఉద్యమ కేంద్రాలపై దాడులు దౌర్జన్యాలు హత్యలు జరిగినప్పుడు పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి చిత్రహింసలకు గురి చేసినప్పుడు ఆయన ప్రజల ను సమీకరించి ఉద్యమాలకు ఊపిరిచ్చిన వ్యక్తి అని వారన్నారు. నేటి తరానికి ఆయన ఆదర్శమని, వారి ఆశయ సాధన కోసం నెటి యువత ముందుకు రావాలని ఎర్రజెండా పేదలకు అండగా ఉంటుందని ప్రజా సమస్యల కోసం ఎర్ర జెండా పోరాటాలు చేస్తుందని ఎవరన్నారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జుట్టుకొండ బసవయ్య, పట్టణ కార్యదర్శి మిట్ట గనుపుల ముత్యాలు, టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, షేక్ రెహమాన్ ,నారదాసు శ్రీనివాస్, సత్తిరెడ్డి, సైదులు ,వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్: మల్లువెంకట నరసింహారెడ్డి ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు కమ్యూనిస్టు నాయకులు మల్లు వెంకట నరసింహారెడ్డి 20వ వర్ధంతిని నిర్వహించి మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడూ కూడా పేద ప్రజలకు అండగా నిలబడి పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు చేసి ఎన్నో ఉద్యమాలలో పాల్గొని అసువులు బాసిన అమరవీరుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని కోరారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఎర్రజెండా నేడు ముందుకెళ్లాలని కోరారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తంగేళ్ల వెంకటచంద్ర, నూకల లక్ష్మీనరసమ్మ, ఖాసీం, మాదారి నరసింహాచారి, చందాల బిక్షం, సిద్దెల వెంకటయ్య, నెట్టెం వెంకటేశ్వర్లు, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, బండిగోపి, ఆవుల సైదులు పాల్గొన్నారు.

మునగాల: వీర తెలంగాణ సాయుధ రైతాం గ పోరాట యోధుడు మల్లు వెంకట నరసింహారెడ్డి 20 వ ర్ధంతి గురువారం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు చిత్రప టానికి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జూలకంటి విజయలక్ష్మి, బచ్చ లకూర స్వరాజ్యం,షేక్ సైదా పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణలో కొనసాగుతున్న ఫ్యూడ ల్ రాచరిక పాలనకు వ్యతిరేకంగా మల్లు వెంకట నరసింహారెడ్డి పోరాడారని చెప్పారు. విద్యార్థి దశ నుండి పోరాటం ఎంచుకున్న మహా నాయకుడు వెంకట నరసిం హారెడ్డని కొనియాడారు ఈ కార్య క్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు మండవ వెంకటాద్రి, నాయకులు షేక్ ఖాజాబీ, బచ్చలకూ రమంగమ్మ, రాములమ్మ పాల్గొన్నారు.

గరిడేపల్లి: భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి



గరిడేపల్లి...

కోసం అసువులు బాసిన అమరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీ ఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ అన్నారు మండల కేంద్రమైన ఎమ్మెస్ భవనంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు సీనియర్ కమ్యూనిస్టు నాయకులు స్వర్గీయ మల్లు వెంకట నరసింహారెడ్డి 20వ వర్ధంతిని గురువారం నిర్వహించి మాట్లాడారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు చేసి ఉద్యమాల్లో పాల్గొని అసువులు బాసిన అమరవీరుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని కోరారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేమ గాని వెంకటేశ్వర్లు ఖాదర్ రావులపెంట జానకమ్మ, వెంకటనారాయణ, రాజు, నాగరాజు పాల్గొన్నారు.

చివ్వెంల: భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం అసువులు బాసిన అమరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఇట్టమళ్ళ



చివ్వెంల....

స్టాలిన్ అన్నారు. మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు మల్లు వెంకట నరసింహారెడ్డి 20 వ వర్ధంతిని గురువారం నిర్వహించారు. అదేవిధంగా టూటౌన్ కమిటీ ఆధ్వర్యంలో కుడకుడలో చిత్రపటానికి పూవమాల వేసి జోహర్లు అర్పించడం జరిగింది జిల్లా కార్యవర్గ సభ్యులు కోట గోపి కార్యదర్శి పెండిగె నాగమణి, పట్టణ కమిటీ సభ్యులు నాగేష్, మండల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, కంచుగట్ల శ్రీనివాస్,ఎలమంచమ్మ, సోమసక్కు కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బొప్పాని సులేమాన్, పల్లేటి వెంకన్న, మాజీ ఎంపీపీ ఏసోబు, అంబయ్య, కొండేటి ఏసు, నవీన్, బచ్చలి కన్నయ్య, అనిల్, వెంకన్న, కత్తి లక్ష్మణ్, వెంకటమ్మ, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

● తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు



నవతెలంగాణ-మునగాల

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన బోజనం అందించాలని మునగాల తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు సూచించారు. బుధవారం రాత్రి మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ చేసి హాస్టల్ పిల్లలతో కలిసి బోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంటలు తయారు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. బియ్యంలో ఎలాంటి పురుగులు లేకుండా చూసుకోవాలన్నారు. ఏరోజుకారోజు తాజా కూరగాయలనే తెచ్చుకోవాలన్నారు. కిచెన్ మరియు వంటశాలలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు వడ్డించే దాని కంటే ముందే హాస్టల్లో పనిచేసే ఒకరు భోజనం తిని టెస్ట్ చేయాల న్నారు. తదుపరి పిల్లలకు పెట్టాలన్నారు. పరిశుద్ధమైన మంచినీరు అందించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం హాస్టల్‌కు సరఫరా అవుతున్న బియ్యాన్ని పరిశీలించారు. అన్నం, కూరలు, వంటపాత్రలు, వాటర్ ఫిల్టర్, బాత్ రూమ్, టాయిలెట్స్, స్టాకు రిజిస్టర్‌ను పరిశీలించారు. నలుగురు విద్యార్థులు హాస్టల్ సిబ్బంది ఒకరితో ఫుడ్ కమిటిని ఏర్పాటు చేశారు. గణపవరం రోడ్డు నుంచి హాస్టల్ వరకు స్ట్రీట్ లైట్లను ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరగా స్పందించిన తాహసీల్దారు వెంట నే పంచాయతీ కార్యదర్శితో చం ద్ర శేఖర్ తో మాట్లాడి వీధి దీపా లు వేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపి డిఓ రమేష్ దీన్ దయాళ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నారపరాజు రామారావు, హాస్టల్ వార్డెన్ భాస్కర్ పాల్గొన్నారు.

ఇథనాల్ కంపెనీ ఎత్తివేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మోతే

ఆహార ధాన్యాల ద్వారా ఉత్పత్తి చేసే ఇథనాల్ కంపెనీని ఎత్తివేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాభిప్రాయం సేకరించకుండా కంపెనీల ద్వారా వచ్చే దుష్ఫలితాలను ప్రజలకు వివరించకుండా మండల పరిధిలోని రావిపహాడ్ గ్రామంలో ఎలా నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం ఇచ్చల విడిగా ఇథనల్ కంపెనీలకు అనుమతి ఇవ్వటం విడ్డూరంగా ఉందన్నారు. ఆహార పదార్థాల ద్వారా ఇథనల్ తయారు చేసే విధానాన్ని కనుక్కోవాలి అన్నారు. ఆహార ధాన్యం ఉపయోగించడం వలన భవిష్యత్తులో ఆహార కొరత ఏర్పడి పేదలకు అన్యాయం జరుగుతుందని విచారము వ్యక్తం చేశారు. ఆ పదార్థాలు ఉత్పత్తికి నీరు అవసరం మెండుగా ఉందన్నారు. కంపెనీలకు పాలేరు జలాలు ఉపయోగించడం వలన ప్రజలకు మంచినీరు కొరత, పంటల సాగుకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కంపెనీలకు ప్రభుత్వాలు చే రాయితీలు సబ్సిడీల పైన ఆధారపడి నడుస్తున్నా యన్నారు దీని వలన ప్రజలకు ప్రయోజనం లేక పోవడమే కాదు పొగ నీరు ముక్కు కనుల దురదలు, క్యాన్సర్ కారకాలు, శ్వాసకోశ వ్యాధులు ప్రబలి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. 12 కిలోమీటర్ల వరకు ఈ ఫ్యాక్టరీ వాసనలు వెదజల్లు తాయన్నారు వెంటనే మూసివేయాలని లేనియెడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రైతాంగాన్ని సమీకరించి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

మధ్యాహ్న భోజనానికి నిధులు పెంచాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మోతే



ప్రభుత్వ పాఠశాలలో మ ధ్యాహ్నం భోజనానికి నిధులు పెం చాలని ఆ సంఘం ఉపా ధ్యక్షులు అక్కెనపల్లి వినయ్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేం ద్రంలో సంఘం నాయకులతో సమావేశం నిర్వ హించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించేవారు పేదలు మధ్య తరగతివారు చెందిన విద్యార్థులు ఉన్నారు ప్రభుత్వం విద్యార్థుల పౌష్టికాహారానికి అధిక నిధులు కేటాయి ంచడంలో విఫల మైందన్నారు ఒక విద్యార్థికి రోజు రూ.8 కేటాయిస్తే ఎలా సరి పోతాయని ప్రశ్నించారు. సరైన భోజనం లేక విద్యార్థులు అర్ధ ఆకలితో అల్లాడిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. సరియైన పౌష్టికాహారం అందక విద్యార్థులు అనారోగ్య సమస్యలతో సతమత మవు తున్నారని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో మహేష్, రాకేష్, గణేష్, నాయకులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ కోదాడరూరల్



ప్రపంచ మృతిక దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన కార్యక్రమం అన్ని గ్రామాలలోని రైతు వేదికలలో నిర్వహించినట్లు మండల వ్యసాయాధికారిని పాలెం రజనీ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమి ఆరోగ్యం, మట్టిలో సూక్ష్మజీవుల ప్రాముఖ్యత, సేంద్రియ ఎరువుల వినియోగం, పచ్చిరొట్ట పంటల ప్రాముఖ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగనది అన్నారు. భూమి సంరక్షణ, భవిష్యత్తు తరాల భద్రతకు రైతుల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగ నిర్వహించబడినది అని తెలిపారు. ఈ కార్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు నగేష్ , సల్మా , రైతులు కనగాల నారాయణ, లింగయ్య, నాగేశ్వరావు, కిరణ్, వీరబాబు మొదలగు వారు పాల్గొన్నారు.

సుల్తాన్‌పురం తండాలో వ్యక్తి హత్య



నవతెలంగాణ-మఠంపల్లి

వ్యక్తిని హత్య చేసిన ఘటన గురువరాం మండలంలోని భీమ్లాతండాలో జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..భీమ్లాతండాకు చెందిన పాంగోత్ పాచ్య(35)ను గ్రామానికి చెందిన వారే హత్య చేశారని ఆరోపించారు. పోలీసులు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే విచారణ జరిపి నిందితులను పట్టుకుంటామని తెలిపారు.

నేల కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిది

● మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-చివ్వెంల



నేల కలుషితం కాకుండా భవిష్యత్తు తరాలకు సుస్థిరమైన, స్థిరమైన సజీవ వనరుగా అందించడం మన బాధ్యతని మండల వ్యవసాయ అధికారి డి వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన ప్రపంచ మృతిక (భూమి) దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. నేల కలుషితం కాకుండా సహజ సూక్ష్మజీవుల పరిరక్షణ కోసం, నేల జీవశక్తిని కొనసాగించాలని పేర్కొన్నారు. విపరీతమైన రసాయన ఎరువులు, పురుగు మందులు, ఇతర రసాయన ఉత్పాదకాల వాడకంతో నేల స్వభావమే మారిపోతోందన్నారు. నీటి నిలువ సామర్థ్యం, పోషకాల లభ్యత నేల స్వభావం బట్టి ఉంటుందన్నారు. మన నేలల్లో సేంద్రియ కర్బనం తక్కువగా ఉందని దీనిని సరిచేయడానికి పచ్చిరొట్ట, జీలుగ, జనుము, పిల్లి పెసర ఎరువులు వాడాలని సూచించారు. మన నేలల్లో సూక్ష్మపోషకాల లోపాలు ఉన్నాయన్నారు. వేసవి కాలంలో భూమిని వాలుకు అడ్డంగా దున్నుకోవడం వలన భూమి కోతకు గురి కాకుండా ఉంటుందని తెలిపారు. 60 శాతం బోరుబావులు చాలా లోతునుండి నీళ్ళు తోడడం వల్ల లవణాలు పైకి వచ్చి నేలపై పొరగా ఏర్పడి దిగుబడులు తగ్గుతున్నాయని చెప్పారు. గాయంవారిగూడెం రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి బి శైలజ, వట్టి ఖమ్మంపహాడ్ రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి కె.వెంకట్ రెడ్డి, తిరుమలగిరి రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి సహస్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను ఖండించిన మాజీ ఎంపీ బడుగుల

నవతెలంగాణ-సూర్యాపేట

బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీశ్వర్ రెడ్డిల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. గురువారం స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ని అరెస్టు చేసినందున హైదరాబాదులోని కొండాపూర్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన మాజీ మంత్రులు హరీష్‌రావు, జగదీశ్వర్ రెడ్డిలను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అని విమర్శించారు. హరీష్‌రావుని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు, జగదీశ్వర్ రెడ్డిని రాయదుర్గం పోలీస్ స్టేషన్లకు తరలించడం ఏమిటని ప్రశ్నించారు. ఈ నియంత పాలనలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకో బడ్డ ఎమ్మెల్యేలని కూడా చూడకుండా పోలీసులు అక్రమ అరెస్టు చేయడం ప్రజాస్వామ్యం తలదించుకునేలా ఉందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ జీడి బిక్షం, మాజీ ఎంపీపీ నెమ్మది బిక్షం, కౌన్సిలర్ తాహేర్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ హమాలీలకు వయో పరిమితిని ఎత్తి వేయాలి

● ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట



వ్యవసాయ మార్కెట్ హమాలీ కార్మికులకు పెట్టిన 55 ఏండ్ల వయో పరిమితిని ఎత్తి వేయాలని తెల ంగాణ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నెమ్మాది వెంక టేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ మార్కెట్‌లో హమాలీ కార్మికులు 55 ఏండ్ల వయస్సు వరకే హమాలీగా పని చేయాలని పరిమితిని పెట్టడం అన్యాయమని వెంటనే దానిని ఎత్తి వేయాలని నెమ్మాది డిమాండ్ చేశారు. మార్కెట్‌లో ఎగుమతి, దిగుమతి చేసే హమాలీలను నాల్గవ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పేర్కొన్నారు. అదేవిధంగా పీఎఫ్, ఈఎస్ఐ వర్తింప చేయాలని, ఆరోగ్య భీమా, ప్రమాద భీమా, గుర్తింపు కార్డులు, విశ్రాంతి భవనం, మార్కెట్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మహిళా స్వీపర్లు, డబ్బా వాళ్ళకు, రవాణా చార్జీలు చెల్లించాలన్నారు. వయస్సుతో నిమిత్తం లేకుండా ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని, ఉచితా క్యాంటీన్ సౌకర్యం కల్పించాలని నెమ్మాది డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ అధ్యక్షుడు లింగా నాయక్, దస్రు నాయక్, శంకర్,శ్రీనివాస్, వెంకన్న పాల్గొన్నారు.

చంటిబిడ్డతో బావిలో దూకిన మహిళ

● 11 నెలల బాలుడు మృతి.. మహిళను కాపాడిన గ్రామస్తులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్ రూరల్



ఓ మహిళ తన చంటిబిడ్డతో కలిసి బావిలో దూకడంతో బాలుడు మృతి చెంది, మహిళను గ్రామస్తులు ప్రాణాలతో కాపాడిన ఘటన మండల పరిధిలోని లక్కవరం గ్రామంలో బుధవారం చోటుచేసుకొని ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హుజూర్‌నగర్ ఎస్ఐ జి.ముత్తయ్య స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. లక్కవరం గ్రామానికి చెందిన రణపంగు నవీన్‌కు 2018 సంవత్సరంలో గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన మమతతో వివాహం జరిగింది. వారికి ఒక కుమార్తె సాన్వి, 11 నెలల కుమారుడు హయన్ కలడు. నవీన్ హాస్పిటల్‌లో కంపౌండర్‌గా పనిచేస్తుండగా.. మమత ఇంటి వద్దనే ఉంటున్నది. బుధవారం రాత్రి సుమారు 9:5 గంటలకు నవీన్ ఇంటికి వెళ్లి చూడగా కుమార్తె సాన్వి ఒక్కతే ఇంటి వద్ద ఉండగా భార్య మమత కుమారుడితో ఇంట్లో లేనందున బయటకు వచ్చి చూడగా మమత కుమారుడితో కలిసి ఇంటి సమీపంలో గల బావిలోకి దూకింది. వెంటనే నవీన్ తన గ్రామస్తులతో కలిసి మమతను కాపాడారు. కానీ బాబు అప్పటికే నీట మునిగి చనిపోయాడు. భర్త నవీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సీఐ జి.చరమంద రాజు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా గణేష్



నవతెలంగాణ-అర్వపల్లి

తుంగతుర్తి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా మండలంలోని పర్సాయిపల్లి గ్రామానికి చెందిన షేను గణేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో గెలిపించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజే స్తున్నానన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదములు తెలియజేశారు. పార్టీ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి సర్పంచ్ జెడ్పీటీసీ ఎన్నికల్లో తన వంతు కృషి చేస్తానన్నారు.

ప్రపంచ మృత్తిక దినోత్సవం

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ప్రపంచ మృత్తిక దినోత్సవం నిర్వహించారు.అనంతరం మండల వ్యవసాయ అధికారి దంతాల దివ్య భూసార పరీక్ష నమూనా సేకరించే విధానం, భూసార పరీక్ష చేయించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను, ఎరువుల వాడకం గురించి రైతులకు అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్ పవన్ , రైతులు వీరారెడ్డి, నరేందర్, వినయ్, లింగయ్య, ఎల్లయ్య, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమర్జెన్సీని తలపిస్తున్న రేవంత్ రెడ్డి పాలన

● మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్ నగర్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన ఎమర్జెన్సీ పరిపాలన తలపిస్తుందని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు ప్రజా సమస్యలపై పోరాటం చేసే టీఆర్ఎస్ పార్టీ నాయకులపై కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు జగదీశ్వర్ రెడ్డి మరి ఇతర నాయకులపై కేసులను పెట్టి భయభ్రాంతులకు గురి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను కచ్చితంగా అమలు చేయాలన్నారు లేనట్లయితే టిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం పక్కకు పెట్టి ఇతర పార్టీల నాయకుల పై కేసులు పెట్టడం ఎంతవరకు సబబు అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి అబ్దుల్ రబీ మాజీ సర్పంచులు గుజ్జుల సుజాత అంజిరెడ్డి పత్తిపాటి రమ్య కామిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

టౌన్ ఎస్ఐగా లింగయ్య బాధ్యతలు

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ టౌన్ ఎస్సైగా లింగయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలో భాగంగా జిల్లాలో విఆర్‌లో పనిచేస్తున్న లింగయ్యను కోదాడ టౌన్‌కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతలకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు.

గృహహింసపై అవగాహనా కార్యక్రమం



● ముఖ్యఅతిథిగా హాజరైన ఏసీపీ రవికిరణ్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

సెంటర్ ఫర్ డెవలప్మెంట్ అండ్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో గృహ హింసపై జిల్లా కేంద్రంలో సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి ఏసిపి రవి కిరణ్ రెడ్డి హాజరై మాట్లాడారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, వాటిని ఎలా నివారించాలి అనే విషయాలను సెమినార్ లో వివరించారు. మహిళా పోలీస్ స్టేషన్ సిఐ అర్జునయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల లీడర్ దొనకొండ వనిత, భువనగిరి సి డిఈ డబ్ల్యూ కౌన్సిలర్ ఎన్ సరిత, ఆర్ స్వర్ణలత, లక్ష్మీ ప్రసన్న మహిళ పోలీస్ స్టేషన్ ఎస్ఐ అండాలు, పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ లక్ష్మీనారాయణ, మహిళా పోలీస్ స్టేషన్ ఏ ఎస్ ఐ లు బత్తిని రాములు గౌడ్, నస్రత్ అలీ, మహిళా హెడ్ కానిస్టేబుల్ వేదవతి, హెడ్ కానిస్టేబుల్ రమేష్, శ్రీనివాసచార్యులు, పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా సంతోష్



నవతెలంగాణ-రామన్నపేట

యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షునిగా రామన్నపేట పట్టణానికి చెందిన బట్టే సంతోష్ కుమార్ గెలుపొందారు. ఇటీవల ఆన్లైన్లో మండల యూత్ కాంగ్రెస్ ఎన్నికలు నిర్వహించగా ఈ ఎన్నికలో మండలము నుండి ఆరుగురు యూత్ కాంగ్రెస్ మండల్ అధ్యక్ష పదవికి పోటీపడ్డ రు. మండల కేంద్రానికి చెందిన బట్టే సంతోష్ కుమార్ 854 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో బట్టే సంతోష్ కుమార్ మాట్లాడుతూ నా విజయానికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, జిల్లా నాయకులు గంగుల వెంకట రాజా రెడ్డి లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అత్యధిక ఓట్లు వేసి గెలిపించిన మండల యువ నాయకులకు, కాంగ్రెస్ కార్యకర్తలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మహిళల ఆర్థిక బలోపేతమే లక్ష్యం



● జిల్లా కలెక్టర్ హనుమంతరావు

నవ తెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ఉందని, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే వారి కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. గురువారం రోజు పగిడిపల్లిలోని పాత డిఆర్డిఓ కార్యాలయంలో ప్రజా పాలన విజయోత్సవాలలో నేడు జిల్లా సమైక్య సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగిందని, తద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రుణాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. జిల్లాలో 17 మండల సమైక్య ద్వారా జిల్లా సమైక్యను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అన్నారు.బ్యాంకు ద్వారా రుణాలు తీసుకొని చిన్న చిన్న పరిశ్రమలు పెట్టుకొని ఆర్థికంగా మహిళలు స్థిరపడుతున్నారని అన్నారు. బలోపేతం చేయడానికి మహిళలకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రెండు జతల స్కూల్ యూనిఫామ్ లు కుట్టించే బాధ్యత మహిళా సంఘాలకు అప్పగించడం జరిగిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులను కూడా మహిళా సంఘాలకు ఇవ్వడం జరిగిందన్నారు.మహిళలకు గృహ జ్యోతి,గృహలక్ష్మి, ఉచిత బస్సు సౌకర్యం, వంటి పథకాలను తీసుకు రావడం జరిగింది అన్నారు. జిల్లాలో ఐదు మహిళా శక్తి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మహిళ సంఘాలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. మహిళా శక్తి ద్వారా జిల్లాలో కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా సమైక్య అధ్యక్షురాలు రేణుక, డిపిఎంలు, ఏపీఎంలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

15 నుంచి సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు

● జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజ్ గౌడ్ పిలుపు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



ఈ నెల 15, 16, 17 తేదీలలో చౌటుప్పల్‌లో నిర్వహించనున్న సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని నమాతుపల్లి గ్రామంలో మహాసభల పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. డిసెంబరు 15, 16, 17 తేదీలలో చౌటుప్పల్‌లో జిల్లా మూడో మహాసభలో జరుగుతున్నాయని 15వ తేదీన సీపీఐ(ఎం) జనజాతర బహిరంగ సభ జరుగుతుందని ఈ సభకు కేంద్ర రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. జిల్లా ఆవిర్భవించి 8 సంవత్సరాలైనా అనేక ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని దశాబ్దాలుగా అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నావని వ్యవసాయమే జీవనాధారమైన చిన్న, సన్న కారు, మధ్యతరగతి రైతంగం సరైన నీటి వసతి లేక సతమతమవుతున్నారని నీళ్ల లేక వందల ఎకరాల భూములు బీళ్లుగా మారిపోయాయని ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణం, గంధమల్ల రిజర్వాయర్ పనులు నత్తనడక లో ఉన్నావని ఈ ప్రాజెక్టులకు సరిపడ నిధులు విడుదల చేయడంలో పాలకులు నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని అన్నారు. ఎన్నో పోరాటాల ఫలితంగా చిన్న నీటి వనరులకు నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం పనులు వెంటనే చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అలాగే జిల్లా కేంద్ర ఆస్పత్రి తో పాటు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సబ్ సెంటర్లలో అలాగే విద్యారంగం బలహీనంగా ఉందని ఇప్పటివరకు ప్రభుత్వ డిగ్రీ ,పీజీ కాలేజీలు లేవని వెంటనే ప్రభుత్వ కాలేజీలో నెలకొల్పాలని వారన్నారు. టిఆర్ఎస్ పాలన వైఫల్యం ఆ ప్రజాస్వామ విధానాలతో విధానాలతో విసిగిన ప్రజలు రాష్ట్రంలో కాంగ్రెస్కు పట్టం కట్టారు 6 గ్యారంటీ ల పేరుతో ప్రజల ఆకర్షించే అధికారం చేపట్టిన కాంగ్రెస్ హామీల అమలుపట్ల చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని రాజకీయ విలువలకు తిలోదాకాలిచ్చి అసభ్యంగా నేతలలో మాట్లాడుకుంటున మీరు అభ్యంతరంగ ఉందని వారన్నారు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పోరాడుతున్న సిపిఎం జిల్లా మూడవ మహాసభలు డిసెంబర్ 15, 16 ,17 తేదీలలో చౌటుప్పల్ కేంద్రంలో జరుగుతున్నాయని 15వ తేదీన గొప్ప బహిరంగ సభ ఉంటుందని బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుండి ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వారు ప్రజలను కోరారు. ఈ మహాసభలో గత మహాసభ నుండి ఈ మహాసభ వరకు జరిగిన ఉద్యమాలను సమీక్షించుకొని భవిష్యత్ కార్యక్రమాలను రూపొందిస్తామని వారు తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, నాయకులు సిర్పంగి ప్రకాష్, ఐతరాజు కిష్టయ్య, ముత్యం ప్రకాష్, యాదగిరి, జిట్టా అండాలు, జిట్టా లలిత ,జిట్ట చంద్రకళ లు పాల్గొన్నారు.

నరసింహుని సన్నిధిలో దేవదాయ శాఖ కమిషనర్

నవ తెలంగాణ-యాదగిరి గుట్ట



యాదగిరి శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని రాష్ట దేవదాయ శాఖ కమిషనర్ ఇ శ్రీధర్ గురువారం దర్శించుకున్నారు. ఉదయం అభిషేకములో పాల్గొన్నారు. వారికి ఈఓ భాస్కర రావు, దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి ఫోటో ప్రసాదము అందజేశారు.

ప్రజాపాలన విజయోత్సవ కళాజాత

నవతెలంగాణ-మోటకొండూరు

కాంగ్రెస్ ప్రజాపాలన ప్రజావిజయోత్సవాలను గౌరవ కలెక్టర్ డిపిఆర్ఓ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాత మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కళాకారులచే డప్పులు వాయిస్తూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను పాటల రూపంలో కళాకారులు వినిపించి చాడ వర్టూరు గ్రామాల్లో జాత నిర్వహించారు ఇట్టి బృంద సభ్యులు ఎర్ర చరణ్ రాజ్, తాటిపాముల శంకర్, సుడి లావణ్య, భూపతి సిద్ధులు, ఉప్పల శంకరయ్య, ఎండి జహంగీర్, గొల్లపల్లి కిట్టు, శంకరయ్య, పన్నీరు కనకరాజు ఆ పార్టీ నాయకులు భూమండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో శ్రీనివాస్ విజయం

నవతెలంగాణ-మోటకొండూరు



యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మోటకొండూరు మండలానికి చెందిన బుగ్గ శ్రీనివాస్ మండల అధ్యక్షునిగా విజయం సాధించారు. ఆగష్టు నెలలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్కంఠ భరితగా సమీప ప్రత్యర్థి పై 146 ఓట్లతో గెలుపొందగా మొత్తం 1106 ఓట్లు సాధించారు. వివిధ కమిటి సభ్యులుగా జిల్లా ప్రధానకార్యదర్శి రేగురమేష్, ఉపాధ్యక్షులుగా ఎండి మంజూర్, కార్యదర్శులుగా జల్లారు రాజు, కొల్లూరి వేణు, భూమండ్లమహేశ్, ఎరుకలి గణేష్ విజయం సాధించారు. వీరిని ఘనంగా సన్మానించారు సన్మానించిన వారిలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు అనంతుల నవీన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం,ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ఎలిమినేటి జంగారెడ్డి, భూమండ్ల బంగారి నాగ చందర్ రాజ శేఖర్,నాయకులు ఎగ్గిడి వెంకటయ్య ఉన్నారు ఈ సందర్భంగా శ్రీనివాస్ ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.



'మధ్యాహ్న' కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతి

నవ తెలంగాణ భూదాన్ పోచంపల్లి

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో భువనగిరి శాసనసభ్యులు కుంభవ అనిల్ కుమార్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్, కో కన్వీనర్ మంచాల మధు ప్రసాదం విష్ణు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు గత నాలుగు నెలలుగా పెండింగ్ బిల్లులు రాక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికే లక్షల రూపాయలను అప్పులు తీసుకొచ్చి కూరగాయలు వంట సామాగ్రితీసుకొచ్చి విద్యార్థులకు వంట చేస్తున్నారు ఇప్పటికే లక్ష రూపాయలను కిరాణా షాపుల్లో ఉద్దెర పెట్టి రోజు విద్యార్థులకు వంట చేస్తున్నారు ప్రభుత్వం కార్మికులకు అనేక అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పి కనీస వేతనం ఇవ్వకుండా మధ్యాహ్న భోజన కార్మికుల తోటి చేయించుకుంటుందని అన్నారు వారికి కనీసం ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలు కూడా కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికే కార్మికులు లక్షల రూపాయలను తీసుకువచ్చి విద్యార్థులకు కొండ చేసి పెడుతున్నారని పెట్టిన అప్పులనే ప్రభుత్వం కార్మికులకు ఇంతవరకు చెల్లించలేదని దానివల్ల కార్మికులు అప్పులు తీసుకొచ్చి వంట చేసే పరిస్థితులు లేరని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ప్రభుత్వం స్పందించి మధ్యాహ్న భోజన కార్మికులకు చెల్లించాలని అదేవిధంగా వారికి కనీస వేతనంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలను కల్పించాలని అన్నారు వీరితో పాటు కార్యక్రమంలో వెంకటమ్మ కవిత సాలమ్మ లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు

నూతన వధూవరులను ఆశీర్వదించిన హరిశంకర్ గౌడ్

నవతెలంగాణ-మోటకొండూరు

మండలంలోని ముత్తిరెడ్డి గూడెం గ్రామంలోని ఎకెఆర్ ఫంక్షన్ హాల్‌లో అమ్మనబోలు గ్రామానికి చెందిన కోల బాలరాజు కుమారుడు కోల భానుగౌడ్ వైష్ణవిల వివాహ వేడుకకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

చేనేతరంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

● ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

నవ తెలంగాణ-భూదాన్ పోచంపల్లి



చేనేతరంగాన్ని అన్ని విధాల ముందుకు తీసుకెళ్ళేందుకు ప్రభుత్వం తగిన కృషి చేస్తుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం భూదాన్ పోచంపల్లిలో స్థానిక డై హౌస్‌లో ఏర్పాటుచేసిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రూ.466 కోట్లతో వస్త్రాలను కొనుగోలు చేయడం జరిగిందని, మిగతావి కూడా కొనుగోలు పూర్తి చేయడానికి కృషి చేస్తానన్నారు. పొదుపు పథకానికి ప్రభుత్వం రూ.290 కోట్లు ఇవ్వగా ఇందులో రూ.34 కోట్లు పోచంపల్లికి వచ్చాయన్నారు. 256 కోట్లతో ప్రభుత్వం వద్ద ప్రతిపాదనలు ఉన్నాయని, సిద్ధమవుతున్నాయని స్పష్టం చేశారు. అనేక పథకాలు రాబోతున్నాయని, త్రిఫ్ట్ పథకాన్ని పున రుద్ధరించే అవకాశాలు ఉన్నాయన్నారు. ఐఏఎస్టి ఇనిస్ట్యూట్‌కు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టనున్నామని, బాపూజీ త్యాగనిరతిని కొనియాడారు. చేనేతల రుణమాఫీ ప్రభుత్వం తప్పక చేయనుందని, ఈ విషయంలో ధైర్య పడవద్దు అన్నారు. పోచంపల్లి చెరువు కట్టను 12 కోట్లతో మినీ ట్యాంక్ బండ్‌గా ఆధునిక చేస్తామన్నారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ఈ సందర్భంగా అందజేశారు. చేనేతల రుణమాఫీ చేయాలని, వస్త్ర నిల్వలను కొనుగోలు చేయాలని, త్రిఫ్ట్ పథకాన్ని పునరుద్ధ రించేల ప్రభుత్వం చే చేయించాలని స్థానిక మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ ఎమ్మెల్యేను కోరారు కోరారు. కొత్త పెన్షన్ ఇవ్వాలని, లొంబార్డ్ కార్డులు ప్రభుత్వం చేపించాలని చేనేత రాష్ట్ర నాయకులు తడక వెంకటేశం ఎమ్మెల్యేను కోరారు. రాష్ట్ర బడ్జెట్లో చేనేతకు 1000 కోట్లు ప్రభుత్వం చే కేటా ఇంపా జెయించాలని, కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, సంవత్సరం పొడుగునా చేనేత కార్మికులకు పని కల్పించే విధంగా చేయాలని పద్మశాలి రాష్ట్ర నాయకుడు తడక రమేష్ ఎమ్మెల్యేను కోరారు. చేనేతలకు ఉపాధి కలిగే విధంగా తోడ్పాటు అందించాలని, 20 లక్షలకు పెంపొందించాలని పట్టు చీరల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడు భారత లవ కుమార్ ఎమ్మెల్యేను కోరారు. ఈ సదస్సులో చేనేత జౌళి శాఖ అదనపు డైరెక్టర్ వెంకటేశం, ఆర్‌డి డి పద్మ, ఏడి (హెడ్‌ఆఫీస్) చత్రపతి, జిల్లా ఎ.డి ఎండి కామిల్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకంపాండుప్రసంగించారు. ఈ సదస్సులో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, మార్కండేయ స్వామి దేవాలయం చైర్మన్ సీత సత్యనారాయణ, చేనేత కార్మికుల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు రాపోలు శ్రీను, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు గంజి యుగంధర్ పాల్గొన్నారు.

టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



● టీడీపీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బడుగు లక్ష్మయ్య

నవతెలంగాణ-చౌటుప్పల్

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బడుగు లక్ష్మయ్య తెలిపారు. గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉన్న స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి విగ్రహానికి ఆ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం లక్ష్మయ్య మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వాన్ని కార్యకర్తలకు ఇచ్చి మనోధైర్యాన్ని నింపుతూ గ్రామాల ప్రయోజనాల కోసం కార్యకర్తలను సిద్ధం చేయాలని కోరారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్యగౌడ్, నాయకులు నల్ల పర్వతాలుయాదవ్, మారగోని అశోక్‌గౌడ్, పాశం రఘుపతి, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, తడక కోటేశ్వర్, ముత్యాల పాపిరెడ్డి, గోగినేని కృష్ణ, తేజ, గుమ్మడి అంజిరెడ్డి, తొర్పునూరి శ్రీనివాస్‌గౌడ్, చెరుకు అశోక్‌గౌడ్, గణేశ్, గుర్రం నర్సింహా, అంతటి కిష్టయ్య, బండారు సంజయ్ పాల్గొన్నారు.

కూలీలకు గాయాలు.. పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని సూరారం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు పత్తి ఏరడానికి చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి గురువారం ఆటోలో వెళుతున్న సందర్భంగా వెలిమినేడు గ్రామ సమీపంలో ఆటో అదుపుతప్పి పడిపోవడంతో పలువురు కూలీలకు గాయాలయ్యాయి. వెలిమినేడు గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న కూలీలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, రామన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు పున్న రమేష్, పిట్ట వెంకటరెడ్డి లు పరామర్శించి, రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి సూపరింటెంట్ ను కోరారు. పరామర్శించిన వారిలో సూరారం గ్రామ శాఖ అధ్యక్షులు సైదులు, యువజన కాంగ్రెస్ నాయకులు బత్తుల నవీన్ కుమార్, రాజు, నరేష్ ఉన్నారు.

రేపు సీఎం భారీ బహిరంగ సభ

● విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి పిలుపు

నవతెలంగాణ-రామన్నపేట



ఈనెల 7న నార్కట్‌పల్లి మండలంలోని బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించి, అనంతరం నల్లగొండ ఎన్జీ కళాశాలలో నిర్వహించే భారీ బహిరంగ సభ మండల వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో కదలివెళ్లి విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది సంవత్సర కాలం అయిన సందర్భంగా రాష్ట్రంలో ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయన్నారు. హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను విజయవంతంగా అమలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ తమ పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయడానికి నిరంతరం పనికిరాని విమర్శలు, ఆరోపణలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. రాష్ట్ర బడ్జెట్ ను అనుసరించి రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలులోకి తీసుకొస్తున్నారని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రతి సంక్షేమ పథకం అందుతుందన్నారు. నల్లగొండలో జరిగే భారీ బహిరంగ సభకు మండలం నుండి అధిక సంఖ్యలో జన సమీకరణ చేస్తున్నామని, స్వచ్ఛందంగా తరలి రావడానికి ప్రజలు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టే సంతోష్ కుమార్, రామన్నపేట మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందగట్ల రాహుల్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు పున్న అమరేందర్ లను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో టిపిసిసి అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, రామన్నపేట పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరోద్దీన్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గాదే శోభారాణి, నాయకులు జినుకల ప్రభాకర్, పున్న రమేష్, గోదాసు పృథ్వీరాజ్, మాజీ ఎంపీటీసీ మదూరి జ్యోతి, ఎండి అక్రమ్, నల్ల వెంకటరెడ్డి, బొడ్డుపల్లి లింగయ్య, మోటే రమేష్, జాన్ రెడ్డి, కోట సుధాకర్, కొమ్ము శేఖర్, గుర్జాల అంజిరెడ్డి, మేడి శంకర్, బత్తుల నవీన్ కుమార్, పల్లపు రవి, గురుకు శివ, కందుల శివ, కొండ బుచ్చిబాబు, పైళ్ళ వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సినిమా థియేటర్స్ ఓనర్ లింగం యాదవ్‌కు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు భువనగిరి థియేటర్స్ (రాష్ట్రంలోని పలు థియేటర్లకు) ఓనర్ లింగం యాదవ్‌ను సన్మానించారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగుర్ల మోడీరాందేవ్, టాప్ 9 న్యూస్ చిరంజీవి, భరత్ బాలాజీ నాయక్, వెంకట్‌లు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక





నవతెలంగాణ-ఆత్మకూరు(ఎం)

టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షులుగా అరూరు ఎల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శిగా దొడ్డి రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండల కేంద్రంలోనిపీ ఎస్ గార్డెన్‌లో టీఎస్‌యూటీఎఫ్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఎం యాదమ్మ, ఏ సోమయ్య కోశాధికారిగా గడ్డమీది శ్రీను కార్యదర్శులుగా స్వామి, వేణు, భారతి, సంధ్య, ఆనంద్ ,కృష్ణ, సృజన, వీణ లతోపాటు జిల్లా మహాసభల ప్రతినిధులుగా కట్ట రమేష్, డి వెంకన్నలు ఎన్నికయ్యారు. మండల మహాసభలో ముఖ్యఅతిథిగా సంఘం జిల్లా కార్యదర్శి దొడ్డి స్వామి హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తినిబద్ధతతో అంకిత భావంతో పనిచేస్తూ విద్యార్థులకు సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న 4 డిఎలను వెంటనే విడుదల చేయాలి, కేజీబీవీ మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి, మధ్యాహ్న భోజనం బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎల్లయ్య, రవి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘం బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎ యుటఫ్ జిల్లా నాయకులు కే శ్రీనివాస్, సంఘం మాజీ మండల అధ్యక్ష కార్యదర్శులు డి వెంకన్న, జూకంటి కరుణాకర్ పాల్గొన్నారు.

సీపీఐ సీనియర్ నాయకులు స్వామి మృతి

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎం)



మండలంలోని పల్లేర్ల గ్రామశాఖ సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ చాడ స్వామి గురువారం మృతి చెందారు. స్వామి పార్థీవ దేహంపై పార్టీ మండల నాయకులు ఎర్రజెండ కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు సోలిపురం లింగారెడ్డి,జక్క దయాకర్ రెడ్డి,గుర్రం రాజమణి,బోబ్బల్ లాల్ రెడ్డి,గ్రామ శాఖ కార్యదర్శి అంబోజీ రాములు, దుర్గపతి నరసయ్య గోపనపోయిన గోపాల్, రాపోలు స్వామి, కంబాలపల్లి కిష్టయ్య, తండా స్వామి తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా మంగ ప్రవీణ్



● భువనగిరి ఎమ్మెల్యేని కలిసిన ప్రవీణ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ ముఖ్య అనుబంధ విభాగం యువజన కాంగ్రెస్ కు జరిగిన ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా భువనగిరి మండలం చీమల కొండూరు గ్రామానికి చెందిన మంగ ప్రవీణ్ ఘన విజయం సాధించారు. ఆగస్టు 14 నుండి సెప్టెంబర్ 14 వరకు యువజన కాంగ్రెస్ సంబంధించిన ఐ వై సి ఆప్ ద్వారా జరిగిన ఆన్లైన్ ఓటింగ్ లో 18 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాలు లోపు ఉన్న యువతి యువకులను అర్హులుగా చేస్తూ వారిని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల వైపు ఆకర్షింపజేసి కఠినమైన నియమ నిబంధనలతో అఖిలభారత యువజన కాంగ్రెస్ న్యూఢిల్లీ వారు నిర్వహించిన ఈ ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన రెండు అసెంబ్లీ నియోజకవర్గాలను (భువనగిరి మరియు ఆలేరు ను) ఒక జిల్లా యూనిట్ గా చేస్తూ ఎన్నికలు నిర్వహించగా, ప్రస్తుతం భారత జాతీయ విద్యార్థి సంఘం ఎన్ ఎస్ యు ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్న మంగ ప్రవీణ్ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. విద్యార్థి సంఘ నాయకునిగా గత బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వ వ్యతిరేక విద్యార్థి వ్యతిరేక విధానాలపై అనేక కేసులను తట్టుకొని చేసిన పోరాటాల ఫలితంగా జిల్లాలో పార్టీ శ్రేణుల్లో తనకున్న పేరు పనితనం చూసి అందరూ నాయకులు కార్యకర్తలు తన నియామకానికి సహకరించారని, నా నియామకానికి సహకరించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి, ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి, ఎం ఎల్ సి బల్మూర్ వెంకట్ కి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి, డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి కి విజయం కోసం కష్టపడ్డ యువజన కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు సీనియర్ నాయకులు కార్యకర్తలు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

నేలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

● జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.గోపాల్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



నేలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి గోపాల్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బొల్లెపల్లి గ్రామంలో బొల్లెపల్లి క్లస్టర్ రైతు వేదికలో ప్రపంచ మృతిక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భూసార పరిరక్షణ పరిరక్షణలో భాగంగా భూమిలో సేంద్రియ కర్బన పెంపొందించే విధానాలను రసాయన ఎరువులు వాడడం వల్ల నేల యొక్క భౌతిక లక్షణాలలో సమతుల్యత దెబ్బతిని నేల యొక్క ఆరోగ్యము చెడిపోవడమే కాకుండా మనుషుల యొక్క ఆరోగ్యము, మొక్కలు ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని కావున నేలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత రైతుల మీద ఉందని కోరడం జరిగిందనీ, రైతులు వానాకాలంలో పచ్చి రొట్టె ఎరువులు అయినటువంటి జీలుగ, జనుము, పిల్లి పెసర మొదలగు పప్పు ధాన్యాలను వానకాలం పంటకు ముందే భూమిలో కలియ దున్ని నట్లయితే సేంద్రియ కర్బనం , భూమిలో సూక్ష్మజీవుల లభ్యత వలన మొక్క యొక్క ఎదుగుదలకు ఉపయోగపడుతుంది ఆరోగ్యవంతమైన నేలను పెంపొందించడం జరుగుతుందనారు. ఈ యాసంగి పంటలో నారుమడిలో , వరి పంటలో తీసుకోవాల్సిన సంరక్షణ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు , అదేవిధంగా భువనగిరి ఏ డి ఏ వెంకటేశ్వర్లు , డాట్ సెంటర్ కోఆర్డినేటర్ అనిల్, మండల వ్యవసాయ అధికారి డి మల్లేష్ , వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రియాంక, శ్రీశైలం, రైతులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా సైదులు



నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని కోరటికల్ గ్రామానికి చెందిన మందుల సైదులు యూత్ కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన గురువారం నవతెలంగాణ తో మాట్లాడుతూ నీళ్ల నిధులు నియామకాల పేరుతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరంలోపే ఇండ్ల ఎదురుచూస్తున్నా ఉద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు .మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి కృషి చేస్తున్నారన్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి , నియోజవర్గ కాంగ్రెస్ , యూత్ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజవర్గ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మందుల సైదులు ను సాల్వలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన మల్టీ జోన్-II ఐజి సత్యనారాయణ

నవతెలంగాణ - నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



ఈ నెల 7న నల్లగొండ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ శంకుస్థాపనలకు వస్తున్న నేపథ్యంలో మల్టీ జోన్-IIఐజి సత్యనారాయణ బ్రాహ్మణ వెల్లంల, ఎన్‌జి కళాశాల వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్,మెడికల్ కళాశాల వద్ద సభా ప్రాంగణం ను గురువారం పరిశీలించారు. భద్రతా దృష్ట ఎలాంటి ఆ వాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సభకు వచ్చే ప్రజలకు, వీఐపీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు,ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకు పటిష్ట బందోబస్తు తదితర భద్రతా ఏర్పాట్లు పై అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎస్బి డీఎస్పీ రమేష్,నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఎస్బి సిఐ రాఘవరావు, నార్కట్ పల్లి సిఐ నాగరాజు, నల్లగొండ రూరల్ ఎస్ఐ సైదా బాబు ఉన్నారు.



అంతర్ జిల్లా దొంగ అరెస్ట్

- 15.20 లక్షల విలువగల19 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం
- హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ల పరిధిలో మరో 30 దొంగతనాల కేసులు నమోదు
- అదనపు ఎస్పీ నాగేశ్వరరావు

నవతెలంగాణ-సూర్యాపేట

తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకుని తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగను పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను గురువారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు వెల్లడించారు. జనగాం జిల్లాలోని జనగాంలో ఉన్న రాజీవ్‌నగర్‌కు చెందిన శీలంచెట్టి వెంకటరమణ (52) డ్రైవర్‌గా పనిచేస్తూ తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకుని రెక్కీ నిర్వహించి తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతుండే వాడు.కాగా గురువారం స్థానిక కొత్త బస్టాండ్ వద్ద అనుమానస్పదంగా తిరుగుతున్న వెంకటరమణను పట్టణ సిఐ తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకోని తనిఖీ చేసి విచారించగా దొంగతనాలకు పాల్పడినట్లు నేరాన్ని ఒప్పుకోవడం జరిగింది. 2021, 2022 సంవత్సరాలలో సూర్యాపేట పట్టణము లో 2 దొంగతనాలు ,సూర్యాపేట రూరల్ ప్రాంతంలో దొంగతనాలకు పాల్పడ్డాడు. విచారణలో భాగంగా నింధితుడు జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద ,హైటెక్ కాలనీ నందు దొంగతనాలకు పాల్పడి బంగారం దొంగిలిచినట్లు ఒప్పుకున్నాడు. దీనిపై అక్టోబర్ 28 2022 సంవత్సరం నాడు హైటెక్ కాలనీకి చెందిన బొబ్బల రాములు టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగినది.కాగా గతంలో నింధితునిపై సూర్యాపేట పట్టణ పిఎస్ లో రెండు సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఒక కేసు నమోదు కాగా.... హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ల పరిధిలో మరో 30 దొంగతనాల కేసులు నమోదై ఉన్నాయి. అరెస్ట్ చేయబడిన నింధితునిపై విజయవాడ లో హిస్టరీ షీట్స్ ఉన్నట్లు గుర్తించడం జరిగిందని ఏ.యస్పీ తెలిపారు. అదేవిధంగా నిందితుడు నుండి సూర్యాపేట పట్టణ పోలీసులు 15. 20 లక్షల విలువ గల 19 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కేసు విచారణ పర్యవేక్షణ చేసిన సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి రవి ఈ కేసు చేదనలో బాగా పనిచేసిన ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఇన్స్పెక్టర్ వీరరాఘవులు,యస్సై ఏడుకొండలు, టెక్నికల్ టీం సిబ్బంది కర్నాకర్, కృష్ణ, సైదులు, శివ, మధు లను, జిల్లా పోలీసు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సెంటర్ సిబ్బంది సుధాకర్, రవి లను, పోలీసు స్టేషన్ సిబ్బందిని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అభినందించి రివార్డ్స్ అందించారని అదనపు ఎస్పి తెలిపారు.

యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో ఎమ్మెల్యే అనుచరుల హవా



నవతెలంగాణ-మర్రిగూడ

జిల్లా యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మునుగోడు ఎమ్మెల్యే కోమటరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరులు సత్తా చాటారు.బుధవారం రాష్ట్రవ్యాప్తంగా వెలువడిన ఫలితాలలో మునుగోడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మండలంలోని లెంకలపల్లి గ్రామానికి చెందిన అబ్బనబోయిన రామకృష్ణ యాదవ్ 5857 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులలో ఇది భారీ మెజారిటీ.యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన రామకృష్ణ యాదవ్ ను ఎమ్మెల్యే మునుగోడు మండల కేంద్రంలోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో అభినందించి శాలువాతో సన్మానించారు.అబ్బనబోయిన రామకృష్ణ యాదవ్ కు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి,సహకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి,నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ తన పైన ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా,నియోజకవర్గంలో తనదైన పాత్ర పోషిస్తూ యువకుల్లో నూతన ఉత్తేజాన్ని నింపుతూ,పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు.

పంతంగిలో ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామంలో సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహస్ర ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర హెూమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చినుకని శివప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ డివిజన్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి ఉచిత కంటి శిబిరాన్ని హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం సంతోషకరమైన విషయం అని అన్నారు .తెలంగాణ రాష్ట్ర హెూమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చినుకని శివప్రసాద్ సేవలు వినియోగించుకోవాలని వారు చేస్తున్నటువంటి వైద్య సదుపాయాలు, సామాజిక కార్యక్రమాలు ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది వైద్యులు ఉన్నప్పటికీ సేవా దృక్పథంతో కొద్ది మందిలో ఒకరు డాక్టర్ చినుకుని శివప్రసాద్ అని తెలిపారు.సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం సామాజిక కార్యక్రమాలు పేదలకు సాయం అందించాలని ఉద్దేశంతోటి సహస్ర ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు.గతంలోనూ ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి పేద ప్రజలకు ఫౌండేషన్ తరపున ఆదుకుంటానని తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మిషన్ గ్రీన్ ఇండియాలో భాగంగా మొక్కలు నాటరు.ఉచిత కంటి వైద్య శిబిరంలో సుమారు 300 మంది ఉచితంగా కంటి పరీక్షలను చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ మన్మధ కుమార్, కంటి నిపుణులు పి.నాగరాణి శ్రీనివాస్, డాక్టర్ మహేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి చింతల శ్రీకాంత్,బాతరాజు ఆగయ్య, చినుకని మల్లేష్ యాదవ్,చినుకని యువరాజు,సత్యం,సంజీవ,వామనమూర్తి, సంజీవరెడ్డి,అశోక్,సైదులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు మండల కేంద్రంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా మహాసబలు, బిబినగర్ మండల కేంద్రంలో కేఎస్ఎన్ఆర్, ఫంక్షనల్ కె పాల్ వద్ద జరగనున్నట్లు విజయవంతం చేయాలని కోరుతూ ఆలేరు ఎంఈఓ, యుటిఎఫ్ సభ్యులతో కలిసి ఎ లక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సభ్యులని ఉద్దేశించి మాట్లాడారు. యూటీఎఫ్ అధ్యక్షులు వెంకటేష్, పరమేశ్వరరావు, కుమారస్వామి డి మంజుల, రమాదేవి, నరేంద్ర స్వామి, డి వెంకటేష్, రిష్మా రాధిక, లక్ష్మణ్, సి.ఆర్. పి.తిరుపతి, గణిత ఉపాధ్యాయులు , దయాకర్, రవీంద్రాచారి, టీఎస్ యుటిఎఫ్ ఆలేరు సీనియర్ నాయకులు బొమ్మకంటి బాలరాజు పాల్గొన్నారు.

కల్వర్టు, సీసీరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మోత్కూర్

ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో టీయుఎఫ్ఐడిసి నిధుల ద్వారా మంజూరైన రూ.5 కోట్లతో గురువారం బాక్స్ కల్వర్టు, సిసి రోడ్డు నిర్మాణం పనులను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రారంభించారు. కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. స్త్రీ శక్తి పథకంలో భాగంగా మంజూరైన 2 లక్షల రూపాయల డైరీ యూనిట్ ను ప్రారంభించి మోత్కూరు మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ సిబ్బందికి పి పి ఈ కిట్లను పంపిణీ చేశారు అనంతరం వీధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్ సి శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు, పబ్లిక్ హెల్త్ ,డీఇ మనోహర్, ఏఈ సురేష్, తహసిల్దార్ రాంప్రసాద్, ఎంపీడీవో పాల్గొన్నారు.

చికెన్ వ్యర్థాలను చెరువులో వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ- మిర్యాలగూడరూరల్

మండలంలోని రుద్రారం గ్రామంలో చికెన్ వ్యర్థాలను చేపల చెరువులో వేస్తూ ప్రజల అనారోగ్యానికి గురి చేస్తున్న చికెన్‌షాపులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. గురువారం రుద్రారం గ్రామానికి చెందిన ముడావత్ జగన్‌నాయక్ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్‌కు వినతిపత్రం అందచేసి మాట్లాడారు. పట్టణంలోని చికెన్ షాపులో గల వ్యర్థాలను కొంతమంది వ్యాపారస్థులు రుద్రారం చేపల చెరువులో వదులుతున్నారని, ఈ చేపలను తిన్న ప్రజలు పలు వ్యాదుల భారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చికెన్ వ్యర్థాలను చెరువులో కలిపే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనునాయక్, సూర్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు సేంద్రీయ వ్యవసాయం చేపట్టాలి

నవ తెలంగాణ-మిర్యాలగూడ రూరల్



రైతులు రసాయనీక ఎరువులు వాడకుండా సేంద్రీయ వ్యవసాయం చేయాలని ఏడీఏలు దేవ్‌సింగ్ పోరెడ్డి నాగమణిలు అన్నారు. గురువారం ప్రపంచ మృత్తికా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని రైతువేదికలో రైతులకునిర్వహించిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. రైతులు మోతుదుకు మించి ఎరువులను వాడడం వల్ల నేలకు అవసరమైన సూక్ష్మజీవులు, భూసారం తగ్గి పంట దిగుబడి తగ్గుతుందన్నారు. సేంద్రీయ కర్బన పదార్థాలు విచ్ఛిన్నం కాకుండా ఉండాలంటే రైతులు సేంద్రీయ వ్యవసాయం చేపట్టాలన్నారు. పంట కోతల తరువాత వరికొయ్యలను తగులబెట్టవద్దని దాని ద్వారా భూమిలోని సారం దెబ్బతింటుందున్నారు. కార్యక్రమంలో ఏవో సైదానాయక్, ఎస్‌టీఎల్‌వో అర్చన, ఏఈవోలు రమేష్, షఫి, అఫ్రిన్, గోపి, రమ్య, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడి నర్సిరెడ్డి, రైతులు రాఘవరెడి, వెంకన్న, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా కొండ సైదులు

ప్రధాన కార్యదర్శి యల్లావుల వెంకటేష్ యాదవ్

నవతెలంగాణ-గరిడేపల్లి



జర్నలిస్ట్ హక్కుల పోరాటంతో పాటుగా ప్రజల సమస్యల పరిష్కారానికి గణనీయమైన కృషి చేస్తు.. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా మా నూతన ప్రెస్ క్లబ్ నిలుస్తుందని... ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొండ సైదులు, ప్రధాన కార్యదర్శి యల్లావుల వెంకటేష్ యాదవ్ లు స్పష్టం చేశారు. గురువారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మాట్లాడుతు... గత కొన్ని సంవత్సరాలుగా గరిడేపల్లి ప్రెస్ క్లబ్ పనిచే స్తుందని, 5 సంవత్సరాలుగా క్లబ్ అధ్యక్షులు గా తనని ఎంపిక చేయడం పట్ల ఆయన మండల విలేకరులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధికి పాటుపడటమే కాకుండ మండలంలో పనిచేస్తున్న విలేకరులందరి సమస్యలను పరిష్క రించే దిశగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు. మండ లంలో ఎంతోకాలంగా పనిచేస్తున్న విలేకరులకు నేటికి ఇండ్లస్థలాలు కెటాయించలేదని రాష్ట్రంలో వచ్చిన కాంగ్రెస్ పాలనలోనైనా విలేకరులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రిపోర్టర్లు ముచ్చర్ల గోపాలకృష్ణ, మేకపోతుల వెంకటేశ్వర్లు, కొలిపాక జగదీష్ తో పాటు పలువురు రిపోర్టర్లు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా కమిటీలో నల్లగొండ పట్టణం నుండి ముగ్గురికి చోటు

నవతెలంగాణ క్లాక్ టవర్



డిసెంబర్ 2, 3 ,4 తేదీలలో మిర్యాలగూడ పట్టణంలో జరిగిన సీపీఐ(ఎం) జిల్లా 21 వ మహాసభలలో నల్గొండ పట్టణం నుండి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా సయ్యద్ హాశం, జిల్లా కమిటీ సభ్యులుగా ఎండి సలీం, దండెంపల్లి సత్తయ్యలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక కర్షక పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నది సీపీఐ(ఎం) మాత్రమేనని అన్నారు. మహాసభలో జరిపిన తీర్మానాలకు అనుగుణంగా నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల అమలుకు పోరాడుతామని తెలిపారు.

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులుగా శ్రీను



నిడమనూరు : ఈ నెల 3నుండి 4వరకు మిర్యాలగూడలో నిర్వహించిన సీపీఐ(ఎం) జిల్లా 21వ మహాసభలలో తనను జిల్లా కమిటి సభ్యులుగా ఎన్నుకున్నట్లు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను తెలిపారు. గురువారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశ నుండే కమ్యూనిస్టు భావాలు నచ్చి సీపీఐ(ఎం)లో చేరి విద్యార్థి సంఘం, దళిత సంఘంలో పని చేస్తూ పేద ప్రజల పక్షాన నిరంతర వారి యొక్క సమస్యల కోసం పోరాడుతున్నామన్నారు. మండలంలోని ప్రభుత్వం ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన భూముల్లో ఎర్రజెండాలు పాతి లబ్ధిదారులకు అందరికీ పార్టీ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తామని తెలిపారు.

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులుగా మంగా రెడ్డి



మిర్యాలగూడ: సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులుగా రాగిరెడ్డి మంగారెడ్డి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిర్యాలగూడ మండలంలోని రాయిని పాలెం గ్రామానికి చెందిన రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం మిర్యాలగూడ పట్టణంలో ఉంటూ పట్టణ కమిటీ సభ్యులుగా కొనసాగుతున్నారు. మిర్యాలగూడలో ఇటీవల జరిగిన జిల్లా మహాసభలలో మంగారెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నిర్మాణం కోసం కృషి చేస్తానని తెలిపారు.

మూడోసారి జిల్లా కమిటీ సభ్యులుగా చిన్న వెంకులు.



కేతపల్లి.: మండలం లోని ఇనుపాముల గ్రామపంచాయతీ పరిధిలోని రాయపురం గ్రామానికి చెందినసీపీఐ(ఎం పార్టీ నాయకులు బొజ్జ చిన్న వెంకులు మిర్యాలగూడలో జరిగిన సీపీఐ(ఎం21వ జిల్లా మహాసభల్లో జిల్లా కమిటీ సభ్యులుగా మూడవసారి ఎన్నికైనారు. ఈ సందర్భంగా చిన్న వెంకులు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

జిల్లా కమిటీ సభ్యునిగా వినోద్



దామరచర్ల : సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గా మలోతు వినోద్ నాయక్ ఎన్నికయ్యారు .మిర్యాలగూడ పట్టణంలో జరిగిన నల్లగొండ జిల్లా 21వ రెండవసారి ఎన్నికయ్యారు. గురువారం ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలకు కార్యకర్తలను ఎప్పటికప్పుడు సమాయత్తం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్యకర్తలకు అన్ని వేళల అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని వివరించారు.

మూడు ఉద్యోగాలు సాధించిన ఉడుత రేణుక దేవి

నవ తెలంగాణ -నకిరేకల్



నకిరేకల్ పట్టణానికి చెందిన ఉడుత రేణుక దేవి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. నకిరేకల్ మునిసిపాలిటీ పరిధిలో వాసవి నగర్ లో నివాసం ఉంటున్న చిగుళ్ళ శ్రీనివాస్ యాదవ్ భార్య ఉడుత రేణుక దేవి ఇంతకు ముందు గురుకులలో పిజిటి హింది, టీజీటీ హింది రెండింటిలో ఉద్యోగాలు సాధించారు. నిన్న ప్రకటించిన టీజీపీఎస్సీ జేఎల్ ఫలితాలలో జేఎల్ (గెజిటెడ్) ఉద్యోగం సాధించారు. ఉద్యోగుల సాధనకు ఆన్ లైన్ లో తీసుకున్న శిక్షణ ఉపయోగపడిందన్నారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో తాను మూడు ఉద్యోగాలు సాధించినట్లు పేర్కొన్నారు. మూడు ఉద్యోగాలు సాధించిన రేణుక దేవిని పలువురు అభినందించారు.

మామ్నూరు విమానశ్రయానికి సేవాలాల్ మహారాజ్ పేరు పెట్టాలి

టీఆర్‌జీఎస్ రాష్ట్ర వ్యవస్థపాక అధ్యక్షులు రవి నాయక్

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



కేంద్ర రాష్ట్ర ప్రభత్వాలు ప్రతిష్టత్మకంగా ఏర్పాటు చేయనున్న మామ్నూరు (వరంగల్) విమానాశ్రయానికి లంబాడీల ఆరాధ్య దైవం అయిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ పేరును నిర్ణయిస్తూ తెలంగాణ అసెంబ్లీ, సీతకాల సమావేశంలో తీర్మానం చేయాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవినాయక్ ,ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్ర శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. గురువారం మండలకేంద్రంలో వారు మాట్లాడుతూ మామ్నూరు (వరంగల్)లో విమానాశ్రయం ఏర్పాటు చేయడానికి అవసరమైన భూమి సేకరించడానికి ,డిటైల్ ప్రాజెకు రిపోర్టు తయారు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం 253 ఎకరాలు భూమి గుర్తించి 205 కోట్లు విడుదల చేసిందన్నారు. ఈ నేపథ్యంలో లంబాడీలు అత్యధికంగా వుండే వరంగల్ జిల్లా లో ఏర్పాటు చేయనున్న విమానశ్రయనికి సేవాలాల్ మహారాజ్ పేరు పెట్టాలన్నారు.

ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి కంచర్ల భూపాల్ రెడ్డి బహిరంగ లేఖ

నవతెలంగాణ -క్లాక్‌టవర్

ఈ నెల 7న నల్లగొండకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రానున్నందున మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి గురువారం బహిరంగ లేఖ రాశారు. 20 ఏండ్లుగా వెనుకబడిన నల్లగొండ నియోజకవర్గాన్ని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సహకారంతో పలు అభివృద్ధి పనులు శాసనసభ్యునిగా నల్లగొండ ప్రజలకు అందించిన విషయం తమ దృష్టికి తీసుకొస్తున్నామన్నారు. పనులలో ఉదయ సముద్ర సుందరీకరణ, పానగల్ లోని ఛాయా సోమేశ్వర పచ్చల సోమేశ్వర వెంకటేశ్వర ఆలయాల అభివృద్ధి.ఐటీ హబ్ నుండి 30 ఫీట్ల రోడ్డు నిర్మాణం, వల్లభరావు చెరువు మినీ ట్యాంక్ బండ్ పనులు గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేయబడ్డాయన్నారు. ప్రస్తుతం వీటి నిధులు వేరే పనులకు మళ్లించినట్లు తెలుస్తుందన్నారు. రేపు మీరు ప్రారంభించే మెడికల్ కళాశాలకు అనుబంధంగా ప్రభుత్వ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చుటకు 250 కోట్ల రూపాయలు తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉదయ సముద్రం ద్వారా కాల్వ చివరి భూములకు నీరు సరిపడా రావడం లేదు, తుంపిల సేద్యం కోసం డిజైన్ చేయబడిన కాలువలు గ్రామ చెరువులకు నీరు అందించలేకపోతున్నాయని. ఏఎంఆర్పి కాలువను పుట్టంగడి నుండి 4000 క్యూసెక్కుల నీరు వచ్చే విధంగా వెడల్పు చేయుటకు లైనింగ్ కోసం 1500 కోట్లు కేటాయించగలరని కోరారు. బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు నుండి గ్రామాలకు నీరు అందించే కాలువలకు 500 కోట్ల అదనంగా ప్రకటించాలని కోరారు. నల్లగొండ పట్టణ సమగ్ర అభివృద్ధి కొరకు కొత్త మాస్టర్ ప్లాన్ వెంటనే ఆమోదించి రూ. 250 కోట్ల ,నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి మరో 100 కోట్లు ప్రకటించగలరనికోరారు.

వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే గురుకులాల లోపలికి అనుమతి నిరాకరణ



బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ వెంకటేష్

నవతెలంగాణ-తుంగతుర్తి

గురుకుల వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురుకులాల బాట చేపట్టినట్లు బీఆర్ఎస్వీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ,జిల్లా కోఆర్డినేటర్ సిగ వెంకటేష్ గౌడ్, కల్లెట్లపల్లి శోభన్ లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ బాలుర గురుకుల పాఠశాలను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్వీ రాష్ట్ర బృందం పరిశీలించేందుకు రాగా ముందుగానే విషయం తెలుసుకున్న గురుకుల పాఠశాల యాజమాన్యం పాఠశాలకు గేట్లు మూసివేసి తాళాలు వేసింది. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు లోపలికి రావడానికి ఉన్నతాధికారుల అనుమతి తప్పనిసరి అని ప్రిన్సిపాల్ తేల్చి చెప్పారు.దీంతో వీరు పాఠశాల గేటు ముందు బైటాయించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాల్లో నెలకొన్న వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే అడుగడుగునా తమను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో చాలా గురుకుల బాలుర పాఠశాలకు ప్రహరీ సరిగ్గా లేదని, విద్యార్థులు పడుకోవడానికి వసతులు,మరుగుదొడ్లు సక్రమంగా లేవని,తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గురుకులాలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు.నిర్వహణ లోపంతో 11 నెలల్లో 48 మంది విద్యార్థులు మృతిచెందారని తెలిపారు.గత కేసీఆర్ పాలనలో 300 ఉన్న గురుకులాలను 1000 కి పెంచి అన్ని వసతులు, సదుపాయలు కల్పించి నాణ్యమైన భోజనం అందించారని చెప్పారు.ఇప్పటికైనా గురుకులాల పై ఉమ్మడి జిల్లా మంత్రులు, తుంగతుర్తి శాసనసభ్యుడు ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల భవిష్యత్‌ను కాపాడాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య,,నియోజకవర్గ అధ్యక్షుడు గునిగంటి సంతోష్, వడ్డేపల్లి సందీప్, వేల్పు కొండ రామకృష్ణ, మెండే సురేష్, గోపగాని శ్రీనివాస్, వెంకన్న,ఉప్పుల నాగమల్లు, వెంకటేష్, మల్లికార్జున్, మట్టి పల్లి వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్వర్ణపతక విరాళం

నవతెలంగాణ -నకిరేకల్

విద్యార్థులలో ప్రతిభావంతులను మరింత ప్రోత్సహిస్తూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల టాపర్ కు ప్రతిఏటా స్వర్ణపతకం అందించేందుకు ప్రముఖ సాఫ్ట్ వేర్ ఇంజనీర్, యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు యాదవ్ ఒక లక్షా ఇరవై ఐదువేల రూపాయిల నగదును విరాళం ఇచ్చారని కళాశాల ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్వయం కృషితో ఉన్నత విద్యనభ్యసించి దేశవిదేశాల్లో సాఫ్ట్ వేర్ రంగంలో ఇంజనీర్ గా సేవలందిస్తున్న నాగరాజు శాలిగౌరారం మండలం వంగమర్తి గ్రామానికి చెందినవారన్నారు. నకిరేకల్ ప్రాంతంలో పుట్టి పెరిగిన తాను ఈ ప్రాంతం ఋణం తీర్చుకునేందుకు డిగ్రీ కళాశాలలో గోల్డ్ మెడల్ ఏర్పరచడమే సముచితంగా భావించి లక్షా ఇరవైఐదువేల రూపాయిల శాశ్వత డిపాజిట్ పైన వచ్చే వడ్డీతో ప్రతిసంవత్సర ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ టాపర్ కు తమ తల్లి దండ్రులు బెల్లి లింగమ్మ, గంగయ్యల పేరు మీదగోల్డ్ మెడల్ బహూకరించాలని సంకల్పించినట్లు తెలిపారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్వర్ణపతక విరాళం అందించిన బెల్లి నాగరాజును స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు అభినందించారు.

నారాయణ, శ్రీ చైతన్య విద్యాసంస్థలను రద్దు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



వరుసగా విద్యార్థుల ఆత్మహత్యలకు కారణం అవుతున్న నారాయణ, శ్రీచైతన్య విద్యాసంస్థలను రాష్ట్రవ్యాప్తంగా రద్దు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పుల్లూరి సింహాద్రి, ఎం.చంద్రరావు అన్నారు. గురువారం ఆ సంఘం ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫిట్స్ రోడ్డున ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరుసగా రాష్ట్రంలో నారాయణ, శ్రీ చైతన్య విద్యా సంస్థలలో విద్యార్థుల ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, కనీస సౌకర్యాలు లేకుండా నడుపుతున్నారని,ర్యాంకుల కోసం, మార్కుల కోసం ధనార్జన ధ్యేయంగా విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని , ప్రతి సంవత్సరం వందల మంది చనిపోతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి శ్రీ చైతన్య నారాయణ విద్యాసంస్థలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి, పిడమర్తి భరత్, నాయకులు సంధ్య మానస, స్వప్న, నందిని, వర్షిత, మహేష్, పవన్, వినయ్, సాయి , వేణు తదితరులు పాల్గొన్నారు.

దాసోజు జ్ఞానేశ్వర్‌కు డాక్టరేట్

నవతెలంగాణ -క్లాక్‌టవర్

నల్లగొండకు చెందిన ప్రముఖకవి, విమర్శకుడు దాసోజు జ్ఞానేశ్వర్ కు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు సాహిత్య విభాగంలో గురువారం డాక్టరేట్ ను ప్రకటించింది. దాసోజు జ్ఞానేశ్వర్ ఉస్మానియా విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఎస్. రఘు పర్యవేక్షణలో ఆచార్య కోవెల సుప్రసన్న కవిత్వం - పరిశీలన" అనే అంశంపై చేసిన పరిశోధనకుగాను డాక్టరేట్ అందుకోనున్నారు. వీరు నల్లగొండ మండలం పెద్దసూరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య దాసోజు జ్ఞానేశ్వర్ ను అభినందిస్తూ సత్కరించారు. వీరితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రాధాకిషన్, ఉపాధ్యాయ బృందం, కవులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, పెరుమాళ్ళ ఆనంద్, డాక్టర్ సాగర్ల సత్తయ్య మరియు తెలంగాణ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు అభినందనలు తెలిపారు.

పాల సంఘం చైర్మెన్‌గా బుచ్చిరెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎం)

మండల కేంద్రంలోనిపాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మెన్‌గా నరాల బుచ్చిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం పాలసంఘం కార్యాలయంలో నూతన కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. డైరెక్టర్లుగా నాతి రాజు, బూడిది మల్లయ్య, కోల రాములు, యాస వెంకట్ రెడ్డి, బాసాని రాములు, పంజాల కృష్ణమూర్తి, పాలెపాక నరసింహ, రంగ శ్రీను, పంజాల వెంకన్న లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన మాజీ పాలకవర్గ సభ్యులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం మాజీ చైర్మన్, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ సంఘం సెక్రటరీ పంజాల నరసయ్య సభ్యులు కందారపు వీరస్వామి, ఎలగందుల చంద్రయ్య, పోతుగంటి ఉప్పలయ్య, శ్రీను రంగ శ్రీకాంత్ పాల్గొన్నారు.

5

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

శుక్రవారం | డిసెంబర్ 06, 2024 | www.navatelangana.com

గురుకుల విద్యార్థినులకు అవగాహనా సదస్సు



నవ తెలంగాణ- నకిరేకల్

ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థినిలకు బాలలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల హక్కులు, పోక్సో, బాల్యవివాహాలు, మానవ అక్రమ రవాణా, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు తదితరాంశాలపై వివరించారు. అనంతరం విద్యార్థినీలతో ర్యాలీ, మానవ ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత, పద్మావతి, సరిత, కళావతి, శారద, భవాని, డిసిపియు ప్రతినిధులు విద్య, రేవతి, అశ్విత, ఎన్జీవో ప్రతినిధులు ఝాన్సీ, కవిత, బిసి ప్రేమ్ కుమార్, అంగన్వాడీ టీచర్లు కొండ సుజాత, కనుకుంట్ల సుజాత తదితరులు పాల్గొన్నారు.

నేల పట్ల శ్రద్ధ చూపాలి



నవతెలంగాణ- కేతపల్లి

రైతులు తమ నేలల పట్ల శ్రద్ధ చూపాలని మండల వ్యవసాయ అధికారి బి.పురుషోత్తం అన్నారు. గురువారం ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా,నేలల పట్ల శ్రద్ధ చూపటం - సరైన యాజమాన్య పద్ధతులతో వాటిని పరిరక్షించటం అనే అంశంతో, కేతేపల్లి రైతువేదిక లో రైతులకు సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మానవ మనుగడకు ఆధారం అయిన నేల యొక్క ప్రత్యేకతను గుర్తించి భూసారం కాపాడుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో ఏఈఓ లు బాలరాజు ఉమేష్ నాగరాజు పలువురు రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

ఏడాదిపాలన సంబరాలు నల్గొండలో చేయడం సంతోషం

- కరువు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఉదయసముద్రం ఎత్తిపోతల ప్రాజెక్టు
- 40 కోట్లతో చేపట్టనున్న నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన
- 25 వేల కోట్లతో టెండర్లు పిలిచి దశలవారీగా మూసీ ప్రక్షాళన
- లక్షల మందితో బహిరంగ సభ
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజా ప్రభుత్వం ఏర్పడి డిసెంబర్ 7 తో సంవత్సరం నిండుతున్న సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా లో ఏడాదిపాలన సంబరాలు సీఎం రేవంత్ రెడ్డి నల్గొండలో చేయడం సంతోషం అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు నల్లగొండ జిల్లాకేంద్రం సమీపంలో ఎస్ఎల్బీసీ వద్ద ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల పక్కన "రాజీవ్ ప్రాంగణం" లో లక్ష మందితో రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఈనెల 7న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల నిమిత్తం వస్తున్న దృష్ట్యా గురువారం ఆయన ముఖ్యమంత్రి రాక ఏర్పాట్లను పరిశీలించారు. మొదట నార్కట్పల్లి మండలంలోని బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు హెలిప్యాడ్, పైలాన్, లను పరిశీలించారు అనంతరం నల్లగొండలో నూతన వైద్య కళాశాల ను. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి. తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజ్ వద్ద మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడారు.

కరువు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని బ్రమ్మణవెల్లంల ఉదయసముద్రం ఎత్తిపోతల పాజెక్టు

రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ముందుగా సుమారు 1000 కోట్లతో చేపట్టిన బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ చానల్స్ ప్రారంభిస్తారని తెలిపారు. 2008 లో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఉదయ సముద్రం ప్రాజెక్టు కింద బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్ మంజూరు కాగా, 80శాతం పనులు పూర్తయ్యాయని, అయితే గత ప్రభుత్వ హయాంలో పనులు పూర్తి చేయలేదని ,తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూటికి నూరు శాతం పనులను పూర్తిచేశామని తెలిపారు.బ్రాహ్మణ వెల్లేముల ద్వారా సుమారు లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని ,దీని ద్వారా గ్రౌండ్ వాటర్ పెరుగుతుందని, నార్కట్ పల్లి వంటి ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా ఉన్న మండలానికి బ్రాహ్మణ వెల్లేముల ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

పెండింగ్‌లో ఉన్న ఎస్ఎల్బిసికి సైతం రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకించి రాష్ట్ర ముఖ్యమంత్రి 4540 కోట్ల రూపాయలు పెంచి మంజూరి ఇవ్వడం జరిగిందని, అమెరికా నుండి బోర్ మిషన్ కు సంబంధించి బేరింగ్ మంజూరు చేయించడం జరిగిందని, 4000 నుండి 6000 క్యూసెక్కుల నీటితో నాలుగు లక్షల ఎకరాలకు ఎస్ఎల్బీసీ ద్వారా సాగునీరు వస్తుందని తెలిపారు. నల్గొండ జిల్లాకు శాశ్వత పరిష్కారం కానున్నదని, శ్రీశైలం డెడ్ స్టోరేజ్ ద్వారా సాగునీటిని తీసుకోవచ్చని తెలిపారు.

40 కోట్ల తో చేపట్టనున్న నర్సింగ్ కళాశాలక నిర్మాణ పనులకు శంకుస్థాపన

ముఖ్యమంత్రి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో యూనిట్ -2 ఎనర్జైజేషన్ ప్రారంభం తర్వాత నల్గొండ జిల్లా కేంద్రంలో ఎస్ ఎల్ బి సి గంధం వారి గూడెం వద్ద 275 కోట్ల రూపాయలతో నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాల ను ప్రారంభిస్తారని ,అంతేగాక అక్కడే 40 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టనున్న నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అంతే కాక నల్గొండ జిల్లా కేంద్రంలో సెట్విన్ ద్వారా మహిళలకుద్దేశించిన స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్నీ ప్రారంభిస్తారని, లైబ్రరీ భవన నిర్మాణానికి శంకుస్థాపన, కనగల్ , తిప్పర్తి మండలాలకు జూనియర్ కళాశాలు మంజూరయ్యాయని, వాటికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అలాగే నార్కట్, పల్లి దామరచర్ల మండలాలకు డిసెంబర్ 9 తర్వాత జూనియర్ కళాశాలలు మంజూరు చేస్తూ జీఓ రానుందని మంత్రి వెల్లడించారు.

25 వేల కోట్ల తో టెండర్లు పిలిచి దశలవారీగా మూసీ ప్రక్షాళన

వచ్చే నెలలో మూసీ ప్రక్షాళన కోసం 25 వేల కోట్ల రూపాయలతో టెండర్లు పిలిచి దశలవారీగా మూసి ప్రక్షాళనచేపట్టనున్నామని మంత్రి ప్రకటించారు. మూసీ వద్ద దొంగ నిద్రలు చేస్తున్నారు. వాళ్ళకు మూసీని బాగు చేయడం ఇష్టం లేదు. మూసీ శుద్ధీకరణ చేస్తే నకిరేకల్, నల్లగొండ ప్రజలకు ఎంతో ముఖ్యం. నల్లగొండ జిల్లా ప్రజల ఆరోగ్యంతో సంబంధించిన విషయం. బీజేపీ వాళ్ళు మాత్రం నవామి గంగ పేరుతో 30వేల కోట్లతో గంగా నదిని శుద్ధి చేస్తే ఎం కాదు కాని మేము మూసి ని శుద్ధి చేస్తామంటే అడ్డుపడుతున్నారు.పదికోట్ల రూపాయలతో ఎల్లారెడ్డిగూడెం వద్ద టూరిజం ద్వారా హరిత హెూటల్ నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత 500 రూపాయలకే ఎల్పీజీ సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు ,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కింద 3600 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, రుణమాఫీ కింద 25 వేల కోట్ల రైతుల రుణాలు మాఫీ చేశామని, సంక్రాంతి తర్వాత రైతు భరోసాను ముఖ్యమంత్రి ప్రకటించనున్నారని తెలిపారు.

లక్షల మందితో బహిరంగ సభ

నల్గొండలో ఎస్ ఎల్ బి సి గంధం వారిగూడెం మెడికల్ కళాశాల పక్కన " రాజీవ్ ప్రాంగణంలో" నిర్వహిస్తున్న బహిరంగ సభకు లక్ష మంది ప్రజలు హాజరుకానున్నారని, ప్రజలందరూ స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున వచ్చి ప్రజా పాలన సంవత్సరం పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ ,అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రాములు నాయ క్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీవాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్,ఆర్డీవో అశోక్ రెడ్డి,డి ఎస్ పి శివారాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతు ఆందోళన



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

స్లాట్ బుక్ చేసిన తహసీల్దార్ రిజిస్ట్రేషన్ చేయడం లేదని ఆరోపిస్తూ మండల కేంద్రానికి చెందిన రైతు జక్కిడి బాల్ రెడ్డి భార్య కూతురుతో కలిసి తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఆర్థిక అవసరాలరీత్యా తన పేరున ఉన్న 2 ఎకరాల భూమిని ఇతరులకు అమ్ముకున్నానన్నారు. అట్టి భూమిని కొనుగోలుదారుకు రిజిస్ట్రేషన్ చేసేందుకు స్లాట్ బుక్ చేస్తే తహసీల్దార్ రిజిస్ట్రేషన్ చేయడం లేదని ఆరోపించారు. బాల్ రెడ్డి కొడుకు శ్రీనివాస్ రెడ్డి అభ్యంతరం చెప్పడంతోపాటు మాట్లాడుకునేందుకు కొంత సమయం ఇవ్వాలని కోరున్నట్లు తెలిసింది. దీంతో రైతు బాల్‌రెడ్డి, భార్య, కూతుర్లు బుక్ చేసిన స్లాట్ ప్రకారం రిజిస్ట్రేషన్ చేయాల్సిందేనంటూ తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ కారుకు అడ్డంగా కూర్చుని నిరసన చేపట్టారు. తనకు 40 ఎకరాల భూమి ఉండగా 17 ఎకరాలు కొడుకు శ్రీనివాసరెడ్డి పేరున, మరో నాలుగున్నర ఎకరాలు కోడలు పేరున, 9 ఎకరాలు మనుమని పేరున రిజిస్ట్రేషన్ చేసినట్లు బాల్రెడ్డి చెప్పారు. గత కొంత కాలంగా తన కొడుకు తన ఆర్థిక అవసరాలను పట్టించుకోక పోవడంతో రెండు ఎకరాల భూమిని ఇతరులకు అమ్మానన్నారు. మిగిలిన ఎనిమిదిన్నర ఎకరాలు కొడుకు పేరున, 2 ఎకరాలు తన పేరున పెద్దల సమక్షంలోనే రిజిస్ట్రేషన్ చేసుకున్నామని చెప్పారు. తన పేరున రిజిస్ట్రేషన్ కలిగిన భూమిని అమ్మినట్లు చెప్పారు. స్లాట్ బుకింగ్ తేదీ ప్రకారం రిజిస్ట్రేషన్ చేయాల్సిన తాసిల్దార్ చేయడం లేదని ఆరోపించారు.

కుటుంబ కలహాలు ఉన్నాయి: తహసీల్దార్ కృష్ణ

జక్కిడి బాల్ రెడ్డి కుటుంబ కలహాలు ఉన్నాయి. అతని కొడుకు శ్రీనివాస్ రెడ్డి తన తండ్రికి నచ్చ చెప్పుకుంటానని కొంత సమయం ఇవ్వాలని కోరడంతో ఒక గంట సమయం ఇచ్చాను. ఇంతలోనే బాల్ రెడ్డి ఇలా చేయడం సరికాదు. స్లాట్ బుకింగ్ ప్రకారం రిజిస్ట్రేషన్ పూర్తి చేసిన. తండ్రి కొడుకుల సమస్యలు ఏమైనా ఉంటే కోర్టుకు పెళ్లి పరిష్కరించుకోమని సూచించామన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

నవతెలంగాణ-నిడమనూరు

ప్రభుత్వ పాఠశాల ల్లో విద్యనభ్యశిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని తహసీల్దార్ జంగాల కృషయ్య మండల విద్యాధికారి లావూరి వెంకన్న సూచించారు. గురువారం మండల కేంద్రం లోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో వంట సామాగ్రి ని కూరగాయలు తనిఖీ చేసి వంట చేసే కుక్ లకు పలు సూచనలు అందించారు. అనంతరం విద్యార్థుల తో కలిసి భోజనం నాణ్యతను పరిశీలించి మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల విద్యా పర్యవేక్షణ చేయడం తో పాటు నాణ్యమైన భోజనం వంటి విషయాలపై కూడా దృష్టి సారించి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని పేర్కొన్నారు. విద్యారంగానికి ప్రభుత్వ అన్ని రకాల కార్యాచరణ చేపడుతుందని తెలిపారు. వారి వెంట నిడమనూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి. గౌతమ్ పాఠశాల కేర్ టేకర్ రాజేశ్వేరి తదితరులు పాల్గొన్నారు.

మీడియా వారధిగా నిలవాలి

- ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు



నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

: ప్రభుత్వానికి, ప్రజలకు మీడియా వారధిగా నిలవాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. నల్లగొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ ఆయన ప్రారంభించారు. . జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులు సుమారు 200 మంది తమ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకున్నారు. ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు మెడికల్ క్యాంప్ కొనసాగింది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ సంచలనం కోసం అవాస్తవాలు ప్రచారం చేయడం ఇప్పుడు కొన్ని మీడియాలకు అలవాటుగా మారిందని, దానివల్ల మొత్తం మీడియా ఇమేజ్ కు బంగం వాటిల్లుతుందన్నారు. . జర్నలిస్టులకు ఎల్లవేళలా తాను అండగా ఉంటానని చెప్పారు . ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఏర్రెడ్ల చంద్రశేఖర్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమమే ధ్యేయంగా ప్రెస్ క్లబ్ పనిచేస్తుందని.. ఇందులో భాగంగానే ఇటీవల కార్తీక వనభోజనాలు, ఇవాళ మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. కోరిన వెంటనే మెడికల్ క్యాంపు నిర్వహణకు ముందుకు వచ్చిన యశోద హాస్పిటల్, తమ విజ్ఞప్తి మేరకు కార్యక్రమానికి హాజరైన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. . . కార్యక్రమంలో భాగంగా యశోద ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రఫుల్ కిల్లారు, శిల్పారెడ్డి, చేతన్ వీరమనేని, రాఘవేందర్ గౌడ్, కమల్ తేజ్, భాను తేజ, వినీత జర్నలిస్టులను వారి కుటుంబ సభ్యులకు మెడికల్ చెక్ అప్ నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, వైద్యులకు ప్రెస్ క్లబ్ కార్యవర్గం జ్ఞాపకాలు అందజేసి, ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వంగాల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి గుండాల యాదగిరి, కార్యదర్శులు జూలకంటి అశోక్ రెడ్డి, మంజుల, ఉయ్యాల లింగయ్య, కార్యవర్గం కట్టా సుధాకర్, విజయభాస్కర్, ఉపేందర్, సయ్యద్, రామకృష్ణ, జిల్లా యాదయ్య, అశ్వక్ అహ్మద్, మదనా చారి, జాకీర్ అలీ, బజరంగ్ ప్రసాద్, రవీందర్ రెడ్డి, భాస్కర్, మీసాల శ్రీనివాస్, కనకయ్య, ప్రేమ్, హరి ప్రసాద్, సీనియర్ జర్నలిస్టులు గణేష్, జనార్ధన్ రెడ్డి, ఫణీంద్ర, సత్యనారాయణ, సోమ చంద్రశేఖర్, చిక్కుల యాదగిరి, శ్రీధర్, చాంద్, అతీక్ అహ్మద్, అంజయ్య, రాంప్రసాద్, రమేష్, కోటగిరి రామకృష్ణ, కంది శ్రీను, భవాని ప్రసాదు, కారింగుల శ్రీను, ఖలీం, కత్తుల హరీ, స్రవంతి, రవి, వెంకట్, బాలరాజు, సాయి, ముచ్చర్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాల విజయోత్సవాల్లో భాగంగా మండలంలోని దుబ్బతండాలో కిశోర బాలికలకు గురువారం ఐసీడీఎస్ సీడీపీఓ మమత అవగాహన కల్పించి మాట్లాడారు. కిశోర బాలికలకు బాలల హక్కుల గురించి, బాల్య వివాహాలు, మన చుట్టుపక్కల జరుగుతున్న విషయాల పైన అవగాహన కలిగి ఉండాలని ,బాలికలను ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే తల్లిదండ్రులకు ధైర్యంగా వ్యక్తపరచాలని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి, టీచర్ నస్రీన్, అజీత, సూపర్వైజర్ లు వాణి, రాధిక, సుశీల, హేమదేవి, పద్మ, నజీమా బేగం, కవిత, అంగన్వాడీ టీచర్లు సక్కు తదితరులు పాల్గొన్నారు.



విజయవంతమైన సీపీఐ(ఎం) 21వ జిల్లా మహాసభలు

రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈ నెల 2,3,4 తేదీల్లో మిర్యాలగూడలో సీపీఐ(ఎం) జిల్లా 21వ మహాసభలు విజయవంతంగా జరిగినట్లు ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ తెలిపారు. గురువారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 2 వ తేదీన మిర్యాలగూడ పట్టణంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుండి ఎన్ఎస్పీ క్యాంప్ వరకు ప్రదర్శన నిర్వహించి అనంతరం గ్రౌండ్లో జరిగిన బహిరంగ సభలో వేలాది మంది పాల్గొన్నారని తెలిపారు.3,4 తేదీల్లో నందిపాడు లో జరిగిన బృందావన్ గార్డెన్స్ లో ప్రతినిధుల సమావేశాలు విజయవంతమయ్యాయని తెలిపారు.ఈ మహాసభల విజయవంతానికి ఆర్థికంగా, ఇతర రకాలుగా సహకరించిన దాతలకు, ప్రజాసంఘాల బాధ్యులకు, వాలంటీర్లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

చేనేత భీమాకు వయోపరిమితి ఎత్తివేత



నవతెలంగాణ-చండూరు

చేనేత భీమాలకు వయోపరిమితిని ఎత్తివేసినట్టు జిల్లా హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ ఏడి ద్వారక్ తెలిపారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా గురువారంచేనేత సహకార సంఘం భవనంలో డిసిసిబి డైరెక్టర్, సహకార సంఘం చైర్మెన్ జూలూరు శ్రీను అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. త్రిఫ్ట్ ఫండ్ పథకం త్వరలోనే ప్రారంభమవుతుందన్నారు. ఈసారి లీడర్ వ్యవస్థ ఉండదని కార్మికులే నేరుగా ఖాతాలో డబ్బులు జమ చేసుకోవాలని. డబ్బులు సక్రమంగా జమ చేసుకోకపోతే సదర్ కార్మికుడే బాధ్యుడని అన్నారు. త్వరలోనే చేనేత రుణాలు మాఫీ కానున్నయన్నారు. చేనేత భీమాకు వయోపరిమితి సడలించారని, జియో ట్యాగ్ కలిగి ఉండి మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి రూ. 5 లక్షలు వర్తిస్తాయని తెలిపారు. సంఘ చైర్మెన్ జూలూరు శ్రీనివాసులు మాట్లాడుతూ చేనేత కార్మికులకు 45 ఏళ్లకే పించను ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జీఎస్టీ రద్దు చేయాలని,రూ.లక్ష రుణమాఫీ తో పాటు 2లక్షలు కొత్తగా రుణాలు అందించాలని కోరారు. ఏడివో గోపాల్ మాట్లాడుతూ ఇప్పటివరకు అమలైన పథకాలకు ఎంత మంది లబ్దిపొందారు ఏ పథకాల అమలు చేసింది వివరించారు. పలువురు నాయకులు, కార్మికులు మాట్లాడుతూ అర్హులైన వారికి జియో ట్యాగ్ ఇవ్వాలని అలాగే అనుబంధ కార్మికులకు కూడా జియో టాగ్ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివో ప్రసాద్, మేనేజర్ తిరందాసు బిక్షమయ్య, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుర్రం బిక్షమయ్య, గౌరవ అధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, ఉభయ దేవాలయాల ట్రస్ట్ కమిటీ చైర్మెన్ కోమటి వీరేశం, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, సంఘ డైరెక్టర్లు చిట్టిపోలు వెంకటేశం, రావిరాల ఓంకారం కార్మిక సంఘం అధ్యక్షుడు రాపోలు వెంకటేషం, చేనేత పరిరక్షణ సేవా సమితి ఫౌండర్ రాపోలు ప్రభాకర్, అధ్యక్షుడు చెరుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ నగేష్

నవతెలంగాణ-అర్వపల్లి

మండల ప్రాథమిక వైద్యాధికారిగా డాక్టర్ భూక్యా నగేష్ బాధ్యతలను స్వీకరించారు. కొద్దిరోజుల నుండి ఇక్కడ ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గురువారం ఆయన పూర్తి బాధ్యతను స్వీకరించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఆయనను సన్మానించారు. సూపర్వైజర్ లలిత సీనియర్ అసిస్టెంట్లు సునీత ఏ మాధవి ల్యాబ్ టెక్నీషియన్ రవికుమార్ వి నీరజ కే శైలజలు ఉన్నారు

ఘనంగా వికలాంగుల దినోత్సవం

నవతెలంగాణ-మోతే

వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని విద్యాధికారి కార్యాలయంలో బురకచర్ల ఎంపియుపిఎస్ పాఠశాలలో ఘనంగా వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గోపాలరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవికుమార్, రమణ, ప్రధానోపా ఉపాధ్యాయులు వెంకటేశ్వరరెడ్డి, కాంప్లెక్స్ ఇంచార్జి ఆనంద్, కిషోర్, ప్రధానోపాధ్యాయులు డిబోరా, కేజీబీఎస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె సైరన్

నవతెలంగాణ-మోతే

సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో గురువారం సమ్మె సైరన్ ఊదారు. ఈ సందర్భంగా సంబంధించిన వినతి పత్రం మండల విద్యాధికారి కే గోపాలరావుకు సమర్పించారు. ఈనెల 10 నుండి సమ్మె మొదలవుతుందన్నారు ఈనెల 6,7,9 తారీకులలో నిరసన దీక్షలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షణా ఉద్యోగులు పాల్గొన్నారు.

నేడు కోదాడకు మంత్రుల రాక

నవతెలంగాణ కోదాడరూరల్

కోదాడలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు విచ్చేయుచున్నట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని సాయంత్రం నాలుగు గంటల 15 నిమిషాలకు ఆర్టీసీ డిపో పరిశీలన, 5:15 గంటలకు 20 కోట్ల రూపాయలతో మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో ఆర్ అండ్ బి టి డబల్ రోడ్డుకు శంకుస్థాపనలో పాల్గొన్నట్లు తెలిపారు.

భూసార పరీక్షలతో అధిక పంట దిగుబడి

నవతెలంగాణ-చింతలపాలెం

భూసార పరీక్షలు చేసుకొని పంట దిగుబడి పెంచుకోవాలని హుజూర్నగర్ ఏడిఏ రమావత్ రవి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ అదికారి శశాంక్ ఆధ్వర్యంలో ప్రపంచ భూసార దినోత్సవ కార్యక్రమం నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు సంధ్య, భవాని, భవన్ రైతులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-కోదాడరూరల్

అనంతగిరి మండల యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు కర్మేలు ప్రార్థన మందిరంలో పాస్టర్స్ అసోసియేషన్ సెక్రటరీ పాస్టర్ రాజేష్ అధ్యక్షతన ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిషప్ దుర్గం ప్రభాకర్ బైబిల్ సందేశకులుగా పాస్టర్ ప్రశాంత్ యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు రెవరెండ్ డాక్టర్ వి యేసయ్య క్రీస్తు ప్రేమను దయలత్వాన్ని అవాలంభించాకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు జి ఆర్ అబ్రహం ,కోఆర్డినేటర్ యమ్ సుందర్రావు, అనంతగిరి మండల ప్రెసిడెంట్ డానియల్ నాయక్, మండల ప్రెసిడెంట్ శాంతవర్ధన్, ఏసురత్నం, అనంతగిరి మండల కమిటీ సభ్యులు శామ్యూల్ ,ఆనంద్, రావిపాల్, ,హరిగోమ్స్ పాల్గొన్నారు.

వివిధ కేసులలో రూ.2.11 లక్షల జరిమానాలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

వివిధ నేరాలకు సంబంధిత కేసులలో నిందితులు న్యాయమూర్తి ఎదుట తమ నేరాలను అంగీకరిం చటంతో 150 కేసులలో రెండు లక్షల 11 వేల రూపాయల జరిమానాలు విధిస్తూ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ తీర్పును వెలువరించారు. జూదం రోడ్డు ప్రమాదాలు ఘర్షణ తదితర చిన్నచిన్న కేసులకు సంబంధించి ఈ జరిమానాలను విధించారు.

యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా మధుసూదన్

నవతెలంగాణ-గరిడేపల్లి

హుజూర్నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా గరిడేపల్లి మండలం మర్రికుంట గ్రామానికి చెందిన కర్ణం మధుసూదన్ గెలుపొందారు. రాష్ట్రవ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ ఎన్నికలకు నిర్వహించిన పోటీల్లో 173 ఓట్ల మెజారిటీతో ఆయన గెలుపొందారు. మధుసూదన్ గతంలో ఎన్ఎస్‌యుఐలో చురుగ్గా పాల్గొన్నారు. 10 సంవత్సరాలు పార్టీ అధికారంలో లేకపోయినా పార్టీ అభివృద్ధికి తేవడానికి, అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్తంకుమార్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డారు. ఆయన గెలుపు పట్ల పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

అమరవీరుల త్యాగాలు వెలగట్టలేనివి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఇటీవల మృతి చెందిన బాల మల్లేష్ పోటు ప్రసాద్‌ల చిత్రపటాలకు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ మరియు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమరవీరుల త్యాగాలు పోరాటాలు వెలకట్టలేనివి అన్నారు నమ్ముకున్న పార్టీ సిద్ధాంతాల కోసం చివరి వరకు పోరాటాలు చేసిన వారి చరిత్ర పార్టీ మర్చిపోదన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ ఎల్లావుల రమేష్ మండల వెంకటేశ్వర్లు జక్కుల రమేష్ అనసూర్యమ్మ సిహెచ్ సైదులు పాల్గొన్నారు.

7న రాష్ట్ర వ్యాప్తంగా .. ఆటోల బంద్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆటో యూనియన్ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 7న తలపెట్టిన రాష్ట్ర ఆటోల బంద్‌ను విజయవంతం చేయాలని ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు కుర్రి సైదులు, ప్రధాన కార్యదర్శి అహ్మద్‌లు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కొత్త బస్టాండ్ వద్ద బంద్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆటో యూనియన్ నాయకులతో కలిసి వారు ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఆటో కార్మికుల కోసం ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఏడాదికి రూ.12 వేల ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి కావస్తున్న ఇప్పటిదాకా ఎటువంటి హామీలు నెరవేర్చలేదన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేయడంతో ఆటో డ్రైవర్లకు జీవనోపాధి కరువైందన్నారు. ఆటోలు నడుపుతున్న తమకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల కిరాయిలు లేక ఫైనాన్స్‌లు కట్టుకో లేక వందలాది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేద వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేసినందుకు ఆటో డ్రైవర్ల జీవనోపాధికి ఏడాదికి రూ.15 వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు గుండె వెంకన్న, ఖుషి వెంకన్న పోతరబోయిన శ్రీనివాస్, బొడ్డు సురేష్, కరుణాకర్, రాపర్తి రాజు, ఎండి అహ్మద్, మధు,సోమగాని బిక్షపతి, అన్ని అడ్డాల ఆటో కార్మికులు పాల్గొన్నారు.

మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి

నవతెలంగాణ-చివ్వెంల

దేశంలో ఆందోళన కలిగించే స్థాయిలో మహిళలపై దాడులు, హత్యలు, హత్యాచారాలు జరుగుతున్నాయని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి అన్నారు. గురువారం సూర్యాపేట మున్సిపాలిటీలోని కుడకుడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేసిన సెమినార్‌కు ఆమె హాజరై మాట్లాడారు. ఇటీవల కాలంలో ప్రపంచ వ్యాప్తంగా మహిళలపై దాడులు పెరిగాయని అన్నారు. వయసుతో సంబంధం లేకుండా లైంగిక దాడులు, హత్యలు, అత్యాచారాలు వేధింపులు ఆందోళన కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల పని ప్రదేశాలలో ఫిర్యాదుల బాక్సులు పెట్టాలని సుప్రీంకోర్టు చెప్పినా నేటికీ ఆచరణలో అమలు కావడం లేదన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు కవిత, ఐద్వా జిల్లా కోశాధికారి మేకన బోయిన సైదమ్మ, ఐద్వా జిల్లా నాయకురాలు పిండిగా నాగమణి, ఆవు దొడ్డి భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళాహింస వ్యతిరేక దినోత్సవం

నవతెలంగాణ-మఠంపల్లి

అంతర్జాతీయ మహిళాహింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండలంలోని మోడల్ స్కూల్ గురువారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగేళ్ల వెంకట చంద్ర మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మహిళలపై అనేక దాడులు దౌర్జన్యాలు, పసిపిల్లలపై వృద్ధులపై, అత్యాచారాలు వేధింపులు జరుగుతున్నాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతిరోజు ప్రతి సెకండ్ మహిళలు హింసకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వాలు భేటీ బచావో మహిళా రక్షణ అని చెబుతూ ఆచరణలో అనేక సంఘటనలో నేరస్తులకు కుమ్ముకాస్తున్నా రాన్నారు. ఇటీవల పని ప్రదేశాలలో సుప్రీంకోర్టు ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించిన ప్రభుత్వాలు ఆచరణలో పెట్టలేదన్నారు. ఈ కార్యక్రమంలో సౌజన్య,దివ్య, విద్యార్థులు నందిని,డి నాగేశ్వర్, కే రమాదేవి, త్రివేణి, ఎం అఖిల్ బి, జి శైలజ, బి హర్యానారాణి పాల్గొన్నారు.

'భూములను ఆరోగ్యంగా వుంచాలి'

నవతెలంగాణ-మునగాల

రైతులు తమ పంట భూములను ఆరోగ్యంగా వుంచుకోవాలని కోదాడ సహాయ వ్యవసాయ సంచా లకులు ఎల్లయ్య అన్నారు. ప్రపం చ నేల దినోత్సవం సందర్భంగా గురువారం రేపాల గ్రామం లో రైతు వేదికలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కరమైన నేలలు పెంపొందించడం కోసం రసాయన ఎరువులు పురుగు మందులను తగిన మోతాదులో వాడుకోవాలన్నారు. నేల రకాలు, వాటిలో నీటినిల్వ సామర్థ్యం, పోషకాల లభ్యత, భూమిని ఆరోగ్యంగా ఉంచడానికి రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పచ్చి రొట్టె ఎరువుల వాడకం, సూక్ష్మ పోషకాల కొరతను గుర్తించి నివా రించడం చర్యలు చేపట్టాలన్నా రు.వేసవిలో వాలు కు అడ్డంగా లోతు దుక్కులు దున్నడం, వరి కొయ్య కాలు కాల్చకుండా భూమి లోనే కలియ దున్నాలని తెలిపారు.రైతు స్థాయిలో మట్టి నమూనాల సేకరణ ఆవశ్యకతపై అవి గాని కల్పించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి బి రాజు, రేపాల వ్యవసాయ విస్తరణ అధికారి నాగు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్‌కు మూడు రోజులు సెలవు

నవతెలంగాణ-తిరుమలగిరి

వ్యవసాయ మార్కెట్ కు మూడు రోజులు సెలవులు ప్రకటించుటనైనదని మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలగిరి మార్కెట్ పరిధిలోగల సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాల మిల్లుల లొ కొనుగోలు చేసిన పత్తి నిలువలు అత్యధికంగా పేరుకుపోయినందున రైతులు తాము తేచ్చే పత్తి ఎగుమతులు దిగుమతులు దృష్ట్యా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున రైతుల శ్రేయస్సు కొరకు తేదీ :-06-12-2024 అనగా శుక్రవారం రోజున, మరియు తేది 07-12-2024 అనగా శనివారం రోజున మరియు తేది.08-12-2024 ఆదివారం రోజున వరుసగా ఈ మూడు రోజులు బిపత్తిబి కొనుగోలు కేంద్రాలు సెలవులు కావున ఇట్టి విషయాన్ని గమనించి రైతు సోదరులు పత్తి మిల్లుల దగ్గరికి ఎలాంటి పత్తిని తీసుకురాకూడదని రైతులు గమనించగలరని కోరారు.

మహిళలపై పెరుగుతున్న హింసను అరికట్టాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలో కీతవారిగూడెం గ్రామంలో ట్యాంక్ బజార్ నందు ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు సుందరి రమాదేవి ఆధ్వర్యంలో సుందరి రమాదేవి ఇందిరాల త్రివేణి సుశీల మాట్లాడుతూ నేడు మహిళలపై పెరుగుతున్న హింసలను అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలము అయినవి అని అన్నారు. మహిళలపై నేరాలలో తెలంగాణ రాష్ట్రం తొమ్మిదో స్థానంలో ఉన్నది ప్రతి 26 నిమిషాలకు ఒక మహిళ వేధింపులకు గురవుతున్నది ప్రతి 34 నిమిషాలకు ఒక మహిళ అత్యాచారానికి బలవుతున్నారు ఉన్నారు ప్రతి నాలుగు నిమిషాలకు ఒక మహిళ లైంగిక వేధింపులకు గురి అవుతుంది కేసుల్లో కనీసం ఐదు శాతం కూడా శిక్షలవరకు వెళ్ళటం లేదు అని అన్నారు అన్నారు ఈ కార్యక్రమంలో భూతం సరిత జుట్టుకొండ లక్ష్మమ్మ ఆవుల సరోజన ఆవుల నాగమణి కోరదల స్వాతి ఆవుల ఉష నెంబర్ పోయిన వీరమ్మ ఆవుల వెంకమ్మ. ఆవుల సైదమ్మ ఎర్రబోలు నాగమ్మ ఇండ్ల అనుష నెంబర్ పోయిన ఉష ఆలకుంట్ల అరుణ యాగ్గడి విజయ రెడ్డబోయిన జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-మునగాల

సైబర్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మునగాల ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు గురువారం మండలంలోని ఆకుపాముల బాలుర గురుకుల పాఠశాలలో మరియు కళాశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, మత్తు మందులపై, పోలీసు కళాబృందాలతో విద్యార్థులకు అవగాహన కల్పిస్తు న్నామని చెప్పారు. ప్రతి గ్రామాల్లోని కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బ్యాంక్‌ఖాతా ఎటిఎం కార్డ్ ఒపిటి వివరాలు ఇతరులకు తెలపవద్దన్నారు. సైబర్ మోసాలపై1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం పోలీసు కళాకారుల బృందం సాంస్కృతిక, పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శోభారాణి, అసిస్టెంట్ ప్రిన్సిపల్, గోపాలకృష్ణ, వార్డెన్ నరేష్, కళాబృందం ఇన్‌చార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ,చారి, నాగర్జున పాల్గొన్నారు.

నేల ఆరోగ్యం పెంచుదాం ఇలా ..

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రపంచ నేల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం తిరుమలగిరి మండలం తొండ గ్రామ రైతు వేదికలో మట్టి నమూనాను ఎలా సేకరించాలి, ఎలా కాపాడుకోవాలి, నేల ఆరోగ్యాన్ని ఎలా పెంచుకోవాలి అనే విషయాలపై మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ మనుగడకు కీలకమైన మట్టి సంరక్షణ బాధ్యత మన అందరిదీ అన్నారు. మనం తీసుకున్న ఆహారంలో 95 శాతం మట్టి నుండి లభిస్తుంది అన్నారు మట్టిని కాపాడుకునే స్పృహ పెంచేందుకు ప్రత్యేక డిసెంబర్ 5న ప్రపంచ నేల దినోత్సవం జరుపుకుంటారన్నారు. భూమి ఉపరితలంపై ఉన్న 12 అంగుళాల నుంచి 15 అంగుళాల మట్టి 87శాతం జీవరాశులకు కీలకమన్నారు. నేల ఆరోగ్యంగా ఉంటే కచ్చితంగా సారవంతంగా ఉన్నట్లే అన్నారు. నేల ఆరోగ్యం కాపాడాలంటే రైతులు పంట అవశేషాలను కాల్చకూడదన్నారు. నేలలో కలియ దున్నడం వలన నేలలో సేంద్రియ కర్బనం పెరిగి నేల ఆరోగ్యం సారం పెరుగుతుందన్నారు. చెరువు మట్టిని పొలాల్లోకి తీసుకుంటే ఆ మట్టిలో 70 శాతం ఒండ్రు మట్టి, 30 శాతం బంక మట్టి తో పాటు నేలకు కావలసిన నత్రజని భాస్వరం పొటాష్, సూక్ష్మ పోషకాలు పుష్కలంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తే సహించేది లేదు

నవతెలంగాణ-చింతపల్లి



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి సంవత్సరం పూర్తయినప్పటికీ ప్రమాణ స్వీకారం చేసిని ఇప్పటివరకు ఏలాంటి సంక్షేమ పథకం పథకాలకు నోచుకోలేదని, ప్రజలను మోసం చేస్తే సహించేది లేదని బీజేపీ జిల్లా నాయకులు కట్ట నరసింహ అన్నారు. గురువారం మండలంలోని కురుమేడి గేటు వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 6 గ్యారంటీ అని చెప్పి 100 అబద్దాలు ఆడారని ప్రభుత్వాన్ని విమర్శించారు. రైతు ప్రభుత్వాలు చెప్పి రైతుబంధు రైతు భరోసా కు నోచుకోని రైతులను మోసం చేస్తే సహించేది లేదని వారన్నారు. చేయూత పింఛన్లు వృద్ధులు వితంతువు వికలాంగుల పెన్షన్లు వాటి జాడేలేదని, ముందస్తు లక్షలకు ఏ విధంగా వెళ్తారని వారు ఎద్దేవా చేశారు. సంవత్సరం కాలం పూర్తయినప్పటికీ ఇంత పెద్ద వ్యతిరేకత వచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి చెల్లుతుందని వారన్నారు. రైతు బీమా రైతు బంధు, పథకాలను తొలగిస్తే అన్ని తాసీల్దార్ కార్యాలయం ముట్టడిస్తామని వారు అన్నారు. ఇదిలా ఉంటే రానున్న కాలంలో బిజెపి హయాంలో బీసీ ముఖ్యమంత్రి చేస్తానన్న నరేంద్ర మోడీ కలను నిజం చేస్తామని వారన్నారు.

మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పొన్నాల సృజన్

నవతెలంగాణ-తుంగతుర్తి

ఇటీవల విడుదల చేసిన మండల యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన పొన్నాల సృజన్ అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించినట్టు తెలిపారు. ఇతను విద్యార్థి దశ నుండే ఎన్ ఎస్ యు ఐ లో పనిచేస్తూప్రస్తుతం కొనసాగించిన ఆన్లైన్ ఓటింగ్లో కూడా అధిక మెజార్టీతో గెలవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సృజన్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నకు మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా హరిప్రసాద్

నవతెలంగాణ-మిర్యాలగూడ



యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా దామరచర్ల మండలం పుట్టలగడ్డ గ్రామానికి చెందిన రూపావత్ హరిప్రసాద్ ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీలో సాధారణ కార్యకర్తగా ఉన్న హరిప్రసాద్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుని వరకు ఎదిగారు. విద్యార్థి నిరుద్యోగుల సమస్యలపై అనేక పోరాటాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల డిమాండ్ లను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షులను సన్మానించిన ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

యూత్ కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఎన్నికల్లో గెలుపొందిన అధ్యక్షులను స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం అభినందించారు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గా ఎన్నికైన రఘుమారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి తిరుగుడు రవి, మండల అధ్యక్షులు గా గెలుపొందిన బట్టే సంతోష్ కుమార్ (రామన్నపేట), దామనూరి పృథ్వి (చిట్యాల), జిల్లా పృథ్వి (నార్కెట్‌పల్లి), కుకుడాల శంకర్ (కట్టంగూర్), మాద వంశీ (నకిరేకల్), మున్నా అశోక్ (కేతేపల్లి) లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

లావుడి భాషకు జాతీయ బెస్ట్ సర్వీసెస్ సొసైటీ అవార్డు

నవతెలంగాణ-దేవరకొండ

విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ కోఆర్డినేటర్ లావుడి భాష నాయక్ జాతీయ బెస్ట్ సర్వీస్ సొసైటీ అవార్డు అందుకున్నారు.దేవరకొండ పట్టణంలోని హనుమాన్ నగర్ కు చెందిన లావుడి భాష నాయక్ గత 25 సంవత్సరాల మంచి సమాజ సేవకు సంబంధించి హెల్త్ క్యాంపులు, అంగన్వాడి పాఠశాలలో, రాత్రి బడిలో నిరక్షరాస్యులను అక్షరాసులుగా తయారు చేయడం, విలేజ్ డెవలప్ మెంట్ సొసైటీ ద్వారా తాగునీరు లేనటువంటి మారుమూల గ్రామాలు, గిరిజన తండాలలో బోర్ వెల్స్ వేయించి తాగునీటిని అందించడం, ఇల్లు లేనటువంటి నిరుపేద గిరిజనులకు సింగిల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, స్వయం ఉపాధి పథకం కింద కుట్టు శిక్షణ, నిరుద్యోగ యువతలకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ, బంజారా మహిళల కుట్టు అల్లికల సేవలను చేయడంతో బహుజన సాహిత్య అకాడమీ అంతర్జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ బెస్ట్ సర్వీస్ సొసైటీ అవార్డును 2024 అందించినారు. హైదరాబాదు జాతీయ కార్యాలయంలో బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డును అందజేశారు. అవార్డును ఎన్నికచేసిన సెలక్షన్ కమిటీ మెంబర్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మరియు బహుజన సాహిత్య అకాడమీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మరింత ఉత్సాహంతో పేద ప్రజలకు సేవ చేయడంలో ముందుంటానని భాష నాయక్ తెలిపారు.

భవిష్యత్ తరాలకు మంచి నేలను అందించడం మన బాధ్యత

నవతెలంగాణ- నకిరేకల్

నేల కలుషితం కాకుండా భవిష్యత్ తరాలకు స్థిరమైన సజీవ వనరుగా అందించడం మన బాధ్యతని నకిరేకల్ మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ జానిమియా పేర్కొన్నారు. గురువారం మండలంలోని పాలెం గ్రామ శివారులో గల టేకులగూడెం రైతు వేదిక ఆవరణలో ప్రపంచ మృత్తిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విపరీత రసాయనాల వాడకాల వల్ల నేల స్వభావం మారిపోతుందన్నారు. మండలంలో ఉన్న నేలల్లో సేంద్రీయ కర్బనం తక్కువగా ఉండటం వల్ల దానిని సరి చేసేందుకు పచ్చిరొట్ట ఎరువులు వాడాలన్నారు. వేసవిలో భూమిని వాలుగా అడ్డంగా దున్నడం వల్ల భూమి కోతకు గురికాకుండా ఉంటుందన్నారు. సారవంతమైన కర్బన పదార్థాలు కొట్టుకుపోకుండా ఉంటాయన్నారు. నత్రజని వాడకాన్ని తగ్గించడం వల్ల నేలను పరిరక్షించవచ్చున్నారు. భవిష్యత్ తరాలకు మంచి నేలను అందించాల్సిన బాధ్యత మన అందరిపై, ప్రధానంగా రైతులపై ఉన్నదన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ లింగయ్య రైతులు జక్కు వెంకటరెడ్డి, పకీరు మల్లారెడ్డి, బాధిని గోవింద, చౌగోని శ్రీను తదితరులు ఉన్నారు.

సీఎం కప్ 2024లో అన్ని విభాగాల్లోనూ సూర్యాపేట జిల్లానే ముందుండాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సీఎం కప్ 2024లో 36 క్రీడ విభాగాల్లో సూర్యాపేట జిల్లానే ముందుండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. గురువారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నుండి వైబెక్స్ ద్వారా సంబంధిత అధికారుల తో వెబ్ ఎక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. సూర్యాపేట జిల్లాలో పంచాయతీ, మండల, జిల్లా స్థాయి, క్రీడల నిర్వహణ పట్ల సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, అన్ని క్రీడా విభాగాలలో సూర్యాపేట ముందుండేలా చూడాలన్నారు. జిల్లాలోని 23 మండలాలలో క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేపట్టాలని సూచించారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ పేరును ఈ వెబ్సైట్లో http://cmcup2024.telangana.gov.inలో దరఖాస్తు చేసుకోవలసిందిగా కలెక్టర్ సూచించారు. ఆట స్థలాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రతి మండల, పురపాలకనికి ఒక కమిటీని, జిల్లా స్థాయికి ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. క్రీడల నిర్వహణలో సమన్వయంతో కలిసి పనిచేయాలని కలెక్టర్ తెలిపారు.మండల స్థాయిలో అతలెటిక్స్, ఫుట్బాల్ ,వాలీబాల్, కబడ్డీ, కోకో, యోగ ,జిల్లా స్థాయిలో అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాక్సింగ్, స్విమ్మింగ్, రెస్లింగ్, బాస్కెట్బాల్ ,హ్యాండ్ బాల్, ఫుట్బాల్, వాలీబాల్ ,కబడ్డీ, కోకో ,యోగ ,చెస్ ,బేస్బాల్ ,నెట్ బాల్ ,కిక్ బాక్సింగ్, సైక్లింగ్, జూడో, బిలియర్డ్స్ స్నూకర్ ఉంటాయని తెలిపారు. క్రీడా ప్రాంగణాలలో మెడికల్ శిబిరం ఏర్పాటు చేయాలన్నారు.పంచాయతీ స్థాయిలో 7,8 తేదీలలో మండల మరియు పురపాలక స్థాయిలో 10 నుండి 12వ తారీకు వరకు, జిల్లా స్థాయి 16 నుంచి 21 వరకు రాష్ట్రస్థాయి డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు క్రీడలు ఉంటాయని తెలిపారు.ఈ వేబెక్స్ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా యువజన క్రీడల అధికారి జి రామచంద్రరావు ,డి ఆర్ డి ఓ వివి అప్పారావు, డిపిఒ నారాయణరెడ్డి, సిపిఒ ఎల్ కిషన్, డిటిడిఒ శంకర్, రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ హిల్ కాలనీ సెయింట్ జోసెఫ్ హై స్కూల్ కి చెందిన విద్యార్థులు జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లుగా నల్గొండ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి కిరణ్ కుమార్ తెలిపారు. ఎంపికైన జే సుష్మి రాజ్, ఎండి సుభానూర్ లు నవంబర్ 23, 24, 25 తేదీలలో మహబూబాబాద్ జిల్లా కేసముద్రం ,కలువల గ్రామంలో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ అండర్ 17 నెట్ బాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని వీరు ఈనెల 11, 12 ,13 తేదీలలో పంజాబ్ రాష్ట్రంలో గల లుథియానా లో జరిగే జాతీయస్థాయి పోటీలలో ఆడనున్నట్లుగా ఆయన తెలిపారు. జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను సెయింట్ జోసెఫ్ హై స్కూల్ హెచ్ఎం సిస్టర్ డాక్టర్ లలిత, సిస్టర్ క్లారా, పాఠశాల పిఈటి కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

కుక్కలు, కోతుల దాడుల నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

వీధి కుక్కలు. కోతుల దాడుల నుంచి ప్రజలకు రక్షణ కల్పించేందుకు అధికారులు సత్వరమే చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. యాద్గార్ పల్లి గ్రామంలో బుధవారం పిచ్చికుక్క సైర విహారం చేసి ఆరుగురిని తీవ్రంగా గాయపరిచింది. బాధితులు ఏరియాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గురువారం వారిని పరామర్శించి అనంతరం మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో వీధి కుక్కలు, కోతుల బెడద అధికమైందని ప్రజలు ప్రాణాలను అరచేతుల పెట్టుకొని కాలం వెళ్లదీయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పలుమార్లు అధికారులు. ప్రజా ప్రతినిధు లకు విన్నవించుకున్న ఫలితం శూన్యం అన్నారు. వెంటనే అధికారులు స్పందించి కోతుల. కుక్కల దాడుల నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో సతీష్. నాగయ్య. అశోక్. బంటు రేణుక. వెంకటమ్మ ఉన్నారు.

నూతన భవనం, రోడ్డు నిర్మాణానికి మంత్రి హామీ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్ పల్లి పట్టణంలో సుమారు వంద సంవత్సరాల క్రితం నిర్మించిన రహదారి బంగ్లా శిథిలావస్థలో ఉన్నదని,పట్టణ కేంద్రం నుండి మాండ్ర వరకు గల రోడ్డు పూర్తిగా పాడైపోయి గుంతలు పడి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.నిధులు మంజూరు చేసి ఆర్ అండ్ బి భవనం, రోడ్డు నిర్మాణం చేపట్టాలని మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య గురువారం రోడ్లు , భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించి ఆర్ అండ్ బి భవన నిర్మాణానికి, నార్కట్ పల్లి నుంచి మాండ్రా వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

ఎమ్మార్పీఎస్‌ను బలోపేతం చేస్తాం

నవతెలంగాణ-పెద్దవూర

ఎమ్మార్పీఎస్‌ను సాగర్ నియోజకవర్గం లో బలోపేతం చేస్తామని ఆ సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు ముదిగొండ వెంకటేశ్వర్లున్నారు. గురువారం మండల కేంద్రంలో ఆ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా బట్టుగూడెం గ్రామానికి చెందిన ఆదిమల్ల సత్యనారాయణ, సంగారం గ్రామానికి చెందిన తరి రవికుమార్ ను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకు సాగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాలలో నూతన కమిటీలను ఏర్పాటు చేసి మరో ఉద్యమానికి సిద్ధం చేస్తామని తెలిపారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా నిఖిల్ రెడ్డి

నవతెలంగాణ-బీబీనగర్

మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కొలన్ నిఖిల్ రెడ్డి ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించినట్టు తెలిపారు. సందర్భంగా నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ అవకాశాన్ని కల్పించిన భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, గోలి పింగళ్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, నాయకులు గడ్డం బాలకృష్ణ గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ సభ్యులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా యూత్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తనవంతు బాధ్యతగా ఉంటానని అన్నారు. అలాగే యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీగా సోమ శివకుమార్ గెలుపు పొందినట్టు తెలిపారు.

ధనమ్మను పరామర్శించిన దైద రవీందర్

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యకర్త ఢీకొండ ధనమ్మ అనారోగ్యానికి గురైంది. గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆమెను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు మెడిసిన్ ఖర్చులకోసం ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

పలు వివాహ కార్యక్రమాల్లో ...మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలం, మదనపురం, పంగనూరు ప్రవీణ్ హిమబిందు, ఎస్వీఆర్ గార్డెన్స్ , మాల్ గోడుకొండ్ల జె.పి మహల్ ఫంక్షన్ హాల్‌లో సాకలి శేరిపల్లి గ్రామానికి చెందిన బూడిద కొమురమ్మ - సందయ్య గార్ల కూమార్తె శిరీష - కార్తీక్ యాదవ్ గార్ల వివాహ వేడుకలో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు మరియు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి గార్లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు కొండూరు శ్రీనివాస్,శ్రీను యాదవ్,బాదేపల్లి నీరంజన్, శ్రీను, మాచర్ల శ్రీశైలం, ఆకుతోట నర్సింహ్మా, ఉన్నారు.

యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీతిరుపతినాయక్

డిండి :యువజన కాంగ్రెస్ ఎన్నికలలో భాగంగా నిన్న వెలువడిన ఫలితాలలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డిండి మండలం ప్రతాప్ నగర్ గ్రామ మాజీ సర్పంచ్ జరుపుల లక్ష్మీ తిరుపతినాయక్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తన గెలుపునకు సహకరించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పోతుల మల్లయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సహ అధ్యక్షులు పోతుల మల్లయ్యను స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం పరామర్శించారు వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు మంచి వైద్య చికిత్స కోసం తనకు తెలిసిన హైదరాబాదులో ప్రముఖ వైద్యులని సంప్రదించాలని సూచించారు. అనంతరం పెన్షన్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులతో మాట్లాడుతూ పెన్షనర్స్ సంఘం నూతన భవన నిర్మాణం కోసం తన పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. భవన నిర్మాణానికి హామీ ఇచ్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంబయ్య, పన్నాల రాఘవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, సంఘ జిల్లా కార్యదర్శి బాదిని లింగయ్య మండల బాధ్యులు వి. రామలింగం, కే. సోమయ్య కార్యవర్గ సభ్యులు పోతుల రామచంద్రయ్య, వీరమల్ల రవీందర్, చిక్కు రవీందర్, పోతుల వెంకట్ నారాయణ ఉన్నారు.

భూసార పరీక్షలపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-మర్రిగూడ

ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సవం సందర్భంగా మండలంలోని పలు రైతు వేదికలలో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు భూసార పరీక్షలపై అవగాహన కల్పించారు.మండలంలోని ఎరగండ్లపల్లి రైతు వేదికలో మండల ఇన్చార్జ్ వ్యవసాయ శాఖ అధికారి పి.మల్లేష్ మాట్లాడుతూ భూసార పరీక్షలు ఎందుకు చేయించాలి,పరీక్షల వలన ఉపయోగాలను ప్రయోగాత్మకంగా రైతులకు వివరించారు.పత్తి రైతులు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని,భూసార పరీక్షల వలన ఆ భూమి ఏ పంటకు అనుకూలంగా ఉంటుందో తెలుస్తుందని వివరించారు.పశువుల పేడ,ఇతర సేంద్రియ ఎరువులను ఉపయోగిస్తూ భూసారని పెంచి,రసాయన ఎరువుల వాడటం తగ్గించాలని కోరారు.అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పి.శ్రవణ్ కుమార్ మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో రైతులు వివిధ సర్వే నెంబర్లలో వేసిన పంటలను సందర్శించి పంట స్థితిగతులు,యాసంగికి ఏ పంట వేస్తున్నారో స్వయంగా రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలోఏ ఈ ఓ లు పి. విజయకుమార్,నాగ స్వాతి,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

ఉపముఖ్యమంత్రిని కలిసిన యోగానంద చార్యులు

నవ తెలంగాణ -అర్వపల్లి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్కను గురువారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ధరూరి యోగానంద చార్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యోగానంద చార్యులు మండలంలోని ఎన్నో ఏండ్లుగా నిర్మాణం కానీ బొల్లంపల్లి వేల్పుచర్ల బీటీ రోడ్డు తో పాటు అర్వపల్లి నుంచి కొమ్మాల వరకు బీటీ రెన్యువల్ చేయాలని కోరమన్నారు. నిర్మాణం కాకపోవడంతో మండలంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే ఈ నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని కోరారు.

దివ్య జీవన సంఘం కమిటీలో రాజపేట వాసులకు చోటు

నవతెలంగాణ-రాజాపేట

యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో శివానంద ఆశ్రమానికి అనుబంధంగా ఉండే దివ్య జీవన సంఘంను ఏర్పాటు చేయడానికి జనరల్ బాడి సమావేశంలో సభ్యులందరూ కలిసి కమిటీ ఏకగ్రీవ ఎన్నుకోగా రాజపేట మండల వాసులకు చోటు కల్పించారు. బుధవారం వారు తెలిపిన వివరాల ప్రకారం దివ్యజీవన సంఘం గౌరవాధ్యక్షులుగా విష్ణు దేవానంద సరస్వతి ని, అధ్యక్షుడుగా బత్తిని కృష్ణ , ఉపాధ్యక్షులుగా ఇప్ప రాజయ్య, మహేశ్వరం దయాకర్ , ప్రధాన కార్యదర్శి తోట సత్యం , కోశాధికారిగా చెడిదీపు సత్యనారాయణ ని, సహాయ కార్యదర్శిగా బూరుగు సంతోష్ రెడ్డి ని, కార్యవర్గ సభ్యులుగా మార్గం సుధాకర్, చుక్కల రాము, కొంగరి పురుషోత్తం, బేతి శ్రీధర్, ఆరెల్ల చంద్రయ్య, కూరెళ్ళ బాలచారి, శ్రీశైలం లను ఏదోగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. వారికి పలువురు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

నవ తెలంగాణ- మిర్యాలగూడ రూరల్

జనాభాలో 50శాతంకు పైగా ఉన్న బీసీలకు దామాషా ప్రకారం ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. గురువారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ల వల్ల బీసీలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. బీసీలకంటే తక్కువ మార్కులు వచ్చిన అగ్రకులాల వారికి ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. జనాభలో ఆరు శాతం ఉన్న అగ్రకులాలకు 10శాతం రిజర్వేషన్లు కల్పించి 50శాతానికి పైగా ఉన్న బీసీలకు మాత్రం కేంద్రం మొండి చేయి చూపిస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్రం స్పందించి బీసీలకు దక్కాల్సిన రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తాటికొండ విక్రమ్, బాలగోని బాలరాజు, అయిలి వెంకన్న, కుల్కచర్ల శ్రీనివాస్, కుందారం గణేషచారి, శ్రీనివాస్, నరసింహనాయక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల లో బోధించుటకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ - నిడమనూరు

నిడమనూరు తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల లో 5నుండి నుండి 10వ వ తరగతి విద్యానభ్యశిస్తున్న బాలికలకు (పిఇటి)ఫిజికల్ సైన్స్ బోధించుటకు అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించి డెమో లో పాల్గొనాలని పాఠశాల ప్రిన్సిపాల్ పి.విశారాణి గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఏమ్మెసి బి.ఈడి అర్హత కలిగి ఆంగ్ల మాధ్యమం లో విద్యాబోధన చేయాలనీ తెలిపారు.అర్హులైన అభ్యర్థులు పాఠశాల సమయాల్లో తమ ఒరిజినల్ సర్టిఫికెట్ లు తీసుకొని రామానంద ఇంజనీరింగ్ కాలేజ్ చర్లగౌరారం లోని పాఠశాల లో ఈ నేల 6నుండి 7వరకు జరిగే డెమో లో పాల్గొనాలని పూర్తి సమాచారం కోసం 7995010668 నెంబర్ ను సంప్రదించాలని సూచించారు.

తెలంగాణ మ్యాథ్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో టీఎంఫ్ గణిత ప్రతిభా పరీక్ష

నవ తెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో, తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో గురువారం గణిత ప్రతిభ పరీక్ష విద్యార్థులచే నిర్వహించారు. మండల విద్యాధికారి లక్ష్మీ హాజరై మాట్లాడుతూ, ప్రతిభాపాటవ పరీక్షలు విద్యార్థుల ప్రతిభలను వెలికితీస్తాయని చెప్పారు.ఇలాంటి ప్రతిభాపాటవ పరీక్షల వల్ల విద్యార్థుల ఆలోచన ధోరణి మారుతుందని, నైపుణ్యత పెరుగుతుందని అన్నారు. ప్రధానోపాధ్యాయులు మంజుల మాట్లాడుతూ ప్రతిభా పరీక్షల వల్ల, విద్యార్థుల ప్రతిభ వెలుగులోకి వస్తుందని, ఇలాంటి కాంపిటీటివ్ ఎగ్జామ్స్ నిర్వహించడం ఎంతో అభినందనీయమని, తెలంగాణ గణిత ఫోరం కి అభినందనలు తెలుపుతున్నామని అన్నారు. గణిత ఫోరమ్ వ్యవస్థాపకులు పసుపులేటి నరేంద్ర స్వామి మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా గణిత ప్రతిభ పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం గణిత ప్రతిభాపాటవ పరీక్ష ప్రశ్నాపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దూడల వెంకటేష్, జ్యోతుల పరమేశ్వర రావు, ఎగ్జామ్ ఇన్చార్జి రీష్మ రెడ్డి మండల గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏకసభ్య కమిషన్‌ను స్వాగతిస్తూ ర్యాలీ

నవతెలంగాణ -మాడుగులపల్లి

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రామాంజి సైదులు మాదిగ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఏకసభ్య కమిషన్‌ను స్వాగతిస్తూ గురువారం మండల కేంద్రం నుండి మిర్యాలగూడ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ మాట్లాడుతూముప్పై సంవత్సరాల నుండి ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ గురించి పోరాడుతున్న మాదిగ,మాదిగ ఉపకులాల వర్గీకరణ గురించి రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను అమలు చేసుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందున సీఎం రేవంత్ రెడ్డి ఏబిసిడి వర్గీకరణ అమలు చేస్తానని అసెంబ్లీ సమావేశాలలో మాట ఇచ్చారన్నారు.జరిగిన గ్రూప్ ఫోర్త్ గ్రూప్ వన్ నియామకాలలో మాదిగల కి అన్యాయం జరిగిందని ఏబిసిడి వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షులు చింతబాబు మాదిగ,రాష్ట్ర వర్గం ప్రెసిడెంట్ పల్లెటి లక్ష్మణ్ మాదిగ,రాష్ట్ర కార్యదర్శి కంబాలపల్లి వెంకటయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడతల నాగయ్య,నూకపొంగు కాశయ్య,నల్లగొండ నియోజకవర్గ ఇన్చార్జి పుల్లెంల ఏడుకొండలు మాదిగ,జిల్లా నాయకులు పరంజి రంజిత్,సత్యం, ఎర్రోళ్ల శీను,మాడుగులపల్లి మండల అధ్యక్షుడు దాసరి నాగరాజు, వేములపల్లి మండల అధ్యక్షుడు వలపుదాస్ కిరణ్,మిర్యాలగూడ మండల అధ్యక్షుడు ఇంద్రపల్లి శ్రీనివాస్,అప్పల చంటి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఐలయ్య కుటుంబానికి పరామర్శ

మోటకొండూరు-నవతెలంగాణ

రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు భూమండ్ల ఐలయ్య తల్లి భూమండ్ల ఎట్టమ్మ ఇటీవల పరమ పదించినందున వారి కుటుంబ సభ్యులను చేర్పేరు సందర్భాల్లో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మరియు బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ లు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు ఈ కార్యక్రమం లో పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఆలేరులో ఎమ్మార్పీఎస్ బైక్ ర్యాలీ

నవ తెలంగాణ-ఆలేరు టౌన్

మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం బైక్ ర్యాలీ నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి కె రమేష్, జిల్లా అధ్యక్షుడు భూషి మహేష్ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లోనే వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వర్గీకరణ తక్షణమే చేయాలని అన్నారు. మాదిగ మాదిగ ఉపకులాల వెనకబాటుతనంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన వర్గీకరణకు మద్దతు తెలుపాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో మాదిగ, మాదిగ ఉపకులాలకు జనాభా దామాషా ప్రకారం ఇండ్ల పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, నాగరాజు, శ్రీనివాస్, సిద్ధులు, బాలరాజు, కృష్ణ, మురళి, రత్నాకర్, శేఖర్, అనీల్, చిరంజీవి, శ్రీకాంత్, రమేష్, కుమార్, లాజర్, కేశవులు పాల్గొనగా బైక్ ర్యాలీ పటేల్ గూడెం, శ్రీనివాసపురం, గుండ్లగూడెం, సాయిగూడెం, మంథనపల్లి తదితర గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు.

ఎంపీ చామల కిరణ్‌కు కృతజ్ఞతలు తెలిపిన అఖిలపక్ష కమిటీ సభ్యులు

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు పట్టణంలో ఎక్స్‌ప్రెస్ రైళ్ల ఆల్టింగ్ కొరకు ఇటీవల ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ,లోక్సభ సమావేశాలలో, ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో పద్మావతి మచిలీపట్నం సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును ఆపాలని కోరుతూ రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవని కోరారు. కోరిన వెంటనే స్పందించిన చామల కిరణ్‌కు, దక్షణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ జైన్‌కి గురువారం అఖిలపక్ష కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పసుపు నూరి వీరేశం, కో కన్వీనర్ రాచకొండ జనార్దన్ ,చెక్క వెంకటేష్, నంద గంగేష్, ముంబాయి రవి ,కామిటికారి అశోక్, ఎక్కిరి సహదేవ్, సముద్రాల సత్యం తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షునిగా 2వసారి ఎన్నికైనా షేక్ అజారుద్దీన్

మిర్యాలగూడ : యూత్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలలో రెండవ సారి అధ్యక్షునిగా అజారుద్దీన్ ఎన్నికైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందేలా చూస్తామన్నారు. తమ ఎన్నికలకు సహకరించిన రాష్ట్ర జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు

యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షునిగా పర్వేజ్

యువజన కాంగ్రెస్ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షునిగా షేక్ పర్వేజ్ ఎన్నికయ్యారు. మూడు నెలల క్రితం ఆన్‌లైన్‌లో యువజన కాంగ్రెస్ ఎన్నికలు జరగగా పర్వేజ్‌కు 900 కు పైగా ఓట్లు వచ్చాయి. పర్వేజ్ ఎన్నిక పట్ల జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా చిలుకూరి బాలు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అజహర్, నాయకులు జావీద్,మొయిజ్, జానీ, పాషా, షఫీ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శిగా సత్యనారాయణ

డిండి : ఇటీవల డిండి మండల యువజన కాంగ్రెస్ ఎన్నికలు నిర్వహించారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా డిండి గ్రామ నివాసి గడ్డమీది సాయి, కార్యదర్శిగా మండలంలోని నిజానగర్ గ్రామానికి చెందిన వింజమూరి సత్యనారాయణ ఎన్నికైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవకాశానిచ్చిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, మండల అధ్యక్షుడు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర రాంసింగ్ నాయక్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులకు, పలువురు ముఖ్య నేతలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, గ్రామస్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా లింగస్వామి

నవతెలంగాణ - చండూరు

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా ధోనిపాముల గ్రామానికి చెందిన సోమ లింగస్వామి, ఇటీవల తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీ చేశారు. వెలువడిన ఫలితాల్లో మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షునిగా సోమ లింగస్వామి గెలుపొందాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. తనకు సహకరించిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మునుగోడు క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే శాలువాతో సోమ లింగస్వామిని ఘనంగా సన్మానం చేశారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా సాయికుమార్

నవతెలంగాణ-పెద్దవూర

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా పోతునూరు గ్రామానికి చెందిన రేపాకుల సాయి కుమార్ యాదవ్ ఎన్నికయ్యారు. ఇటీవల నిర్వహించిన ఆన్లైన్ ఎలక్షన్లో విజయం సాధించారు.పెద్దవూర మండలం యూత్ కాంగ్రెస్ ఎలక్షన్లో నాకు సహకరించిన మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, నల్లగొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి,మండల అభివృద్ధి ప్రదాత కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ చైర్మెన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డిలకు, పలువురికి కృతజ్ఞతలు తెలిపారు.

పంతంగిలో దివిస్ ఆధ్వర్యంలో హెల్త్ చెకప్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామంలో జిల్లా మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు హెల్త్ చెకప్ లు నిర్వహించారు.గురువారం దివిస్ యజమాన్యం సిఎస్ఆర్ నిధులతో చౌటుప్పల్ డివిజన్ లోని అన్ని మండలాల్లో స్వచ్ఛందంగా విద్యాభివృద్ధి కొరకై అనేక నిధులు ఖర్చు చేస్తుందని పంచాయతీ కార్యదర్శి చింతల శ్రీకాంత్ అన్నారు. పాఠశాల విద్యార్థులకు చెకప్ లు నిర్వహించి 233 మంది విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం ప్రధానోపాధ్యాయులు బి.బాలరాజు,నర్సిరెడ్డి డాక్టర్ జయంతి కుమార్ దివిస్ ప్రతినిధులు గోపి,వంశీకృష్ణ పాల్గొన్నారు.

మంత్రి దామోదరకు బర్రె జహంగీర్ జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు బర్రె జహంగీర్ భువనగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మున్సిపల్ మాజీ చైర్మన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో మంత్రి దామోదరని కలిసి పుష్పగుచ్చమిచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ ఉచిత వైద్య పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడంతో పాటు కొత్తగా 163 చికిత్సలను వర్తింప జేసేలా చర్యలు తీసుకున్నారనితెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పడిగల ప్రదీప్, సయ్యద్ ముల్లానిషా, హీరకార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.